


ధరణి మాడ్యూల్స్ లోఉన్న దరఖాస్తులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

16వ పేజీలో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15, నవంబర్ 2024 16 పేజీలు


# నేడు కార్తీక.. పౌర్ణమి





చండూరు రూరల్, నవంబర్, ప్రభాతవార్త:

కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పౌర్ణమి అనగా కార్తీక మాసంలో శుక్లపక్షంలో పున్నమి తిథి కలిగి 15వ రోజు. కార్తీకమాసంలో పౌర్ణమిరోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ కార్తీకపౌర్ణమి అనేది హరిహరులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్నిమాసాల్లో ఈ కార్తీకమాసం ఒక ప్రత్యేకత కలిగి ఉన్నదని వేదాలు పురాణాలు చెబుతున్నాయి. శివునికి , విష్ణువునికి ఇష్టమైన మాసం కావున మానవాళికి వారిద్దరిని కొలిచి తరిస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని, దీనికి ఎంతో ప్రాశ్యస్తం కలిగి ఉన్నదని పురాణాలు తెలుపుతున్నాయి. ఈ

2 లో..

# జోరుగా పీడీఎస్.. దందా

## మిల్లులోనే రీసైక్లింగ్

- రాజాపేట మండలం పుట్టగూడెం కేంద్రంగా సాగుతున్న రాకెట్
- నామమాత్రంగా దాడులు
- రెచ్చిపోతున్న పీడీఎస్ మాఫియా
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న విజిలెన్స్ శాఖ
- దృష్టి సారిస్తే రైస్‌మిల్లర్ల గుట్టురట్టు

భువనగిరి, ప్రభాతవార్త :

పేదల కడుపులు నింపాల్సిన పిడిఎస్ బియ్యం జోరుగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వరుసగా రేషన్‌షాపుల ద్వారా పంపిణీ






2 లో..



# ఘనంగా బాలల.. దినోత్సవం

వివరాలు లోపలి పేజీల్లో..

# జిల్లాలో సదర్ సమ్మేళన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ పి.రాంబాబు

సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త

జిల్లాలో సదర్ సమ్మేళన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరం నందు జిల్లాలోని

2లో...

# నేడు కార్తీక పౌర్ణమి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎత్తు , పౌర్ణమినాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు. అందువల్ల అనేక వ్రతాలు,పూజలు,దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పురాణాలు వివరిస్తున్నాయి.కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనదని,పురాణాలు చెబుతున్నాయి.ఈ పౌర్ణమిరోజున శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించినవారికి సకల సంపదలు దరి చేరుతాయి. ఇందులో భాగంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించినట్లయితే శుభం చేకూరుతుంది.ఈ రోజున సన్నిహితులకు కార్తీక పురాణ పుస్తకాలను శుభాకాంక్షలు తెలుపుతూ అందజేయడం వల్ల పుణ్యం లభిస్తుంది.మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు,కుంకుమ,పుష్పం,తాంబూలాలతోపాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇవ్వడం చాలా మంచిది.అదేవిధంగా దేవాలయాల్లో సహస్ర లింగార్చనలు చేసినవారికి సర్వ శుభాలు ప్రాప్తిస్తాయని, పురాణ వచనం,ఏ నది దగ్గరలో ఉంటే ఆ నదిలో ప్రాంత:కాలంలో స్నానం చేయాలి,నదులు అందుబాటులో లేనప్పుడు నూతిదగ్గరగాని, చెరువునందుగాని స్నానమాచరించవచ్చు.ఆ సమయంలో "గంగేచ యమునేచైవ గోదావరి,సరస్వతి నర్మదే సింధు కావేరి జలే స్మిన్ సన్నిధింకురు" అంటూ స్నానమాచరించాలి.ఈ రోజు దీపారాదనకు విశేష ప్రాముఖ్యత ఉన్నది.శివ విష్ణు దేవాలయాలలలో దీపాలు వెలిగిస్తారు. విష్ణు ఆలయాల్లో ధ్వజస్తంభం ఎదుట,తులసికోట,దేవుడి సన్నిధిలో ప్రమిదలలో,ఉసిరికాయలపై బియ్యంపిండితో చేసిన ప్రమిదలలో దీపాలను వెలిగించాలి.శివాలయంలో ధ్వజ స్తంభం మీద నందాదీపం పేరుతో అఖండ దీపాన్ని ఆకాశ దీపం పేరుతో ఎత్తైన ప్రదేశాల్లో భరిణలతో (కుండలు,లోహపాత్రలతో తయారు చేసి) వేలాడదీస్తారు. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి చెరువులు,నదులలో జల వనరుల్లో విడిచిపెడతారు.అలా చేయడం పుణ్యప్రదం,అష్టైశ్వర్యాలు కలుగుతాయి.వైజ్ఞానికపరంగా ఆలోచించి చేస్తే ఈ కార్తీక దీపాలను వెలిగించే అనేక దీపాలవల్ల వాటినుంచి వచ్చే వాయువులవల్ల కాలుష్యాన్ని తగ్గించి వాతావరణ శుద్ధి అవుతుంది.తద్వారా మనకు ఆరోగ్యం చేరుతుంది.ఈ రోజు ఆచరించే వ్రతాల్లో భక్తేశ్వర వ్రతం ఒకటి ,ఇది స్త్రీలకు సౌభాగ్యాన్ని కలిగిస్తుంది.భర్తురాలి కోరికను మన్నించి వరాలిచ్చే వ్రతం కాబట్టి దీనికి పేరు.ఇది ప్రాచుర్యంలోకి రావడానికి ఒక కథ ఉంది.పాండుడు కుముద్వతి దంపతులు సంతానార్థం శివుడిని ఆరాధించి ప్రసన్నం చేసుకున్నారు.వారు చేసిన ఆరాధనలో చిన్న లోపం వల్ల సరైన వరం ఇవ్వదలచుకోలేదట శివుడు.అందుకే అల్పాయుష్కుడు అతి మేధావి అయి కొడుకు కావాలా,పూర్ణాయుష్కురాలు ,విధవ అయిన కుమార్తె కావాలా అని అడిగితే కుమారుడినే కోరుకున్నారాదంపతులు.అతడి వయసు పెరుగుతున్నకొలదీ వారిలో గుబులు జోరెత్తుతుంది.ఆ సమయంలో శివపరాయణులైన అలకాపురి రాజకుమార్తెపు వారి దృష్టిపడింది.ఆమె పిలిస్తే పలికేటంత భక్తి శక్తి కలదని విన్నారా దంపతులు.ఆ పిల్లను తమ కోడలిగా చేసుకుంటే తమ బిడ్డను పూర్ణాయుష్కుడిగా మార్చే బాధ్యత ఆమె చూసుకుంటుందని,ఆలోచించి అలాగే చేశారు. వివాహమైన కొన్నాళ్లకే భర్తకోసం యమభటులు వచ్చేసరికి విషయం తెలుసుకుందా సాధ్వి.తక్షణమే తన భక్తి ప్రభావంతో శివుడిని ప్రార్థించి ప్రత్యక్షం చేసుకుని భర్తను పూర్ణాయుష్కునిగా మార్చుకునేవరం పొందిందని పురాణ కథనం. ఇక్కడ మరో కథ కూడా ప్రాచుర్యం పొందింది. ఈ పౌర్ణమికి త్రిపుర పౌర్ణమి అని మరొక పేరు.తారకాసురుడి ముగ్గురు కుమారులూ బ్రహ్మను మెప్పించి అక్కడికైనా స్వేచ్ఛగా సంచరించగలిగే 3 వరాలను వరంగా పొందారు. ఎరివల్లా మరణం లేకుండా వరం కోరారు. అది సాధ్యం కాదన్నాడు బ్రహ్మ.అలాగైతే రథంకాని రథం మీద,విల్లుకాలి విల్లుతో,నారికాని నారిని సారించి, బాణంకాని భాణంతో సంధించి మూడు నగరాలు ఒకే సరళ రేఖలోకి వచ్చాక ఒకే బాణంతో ముగ్గురిని ఏకకాలంలో కొడితేనే మరణం సంభవించేలా వరం కోరారు.ఇవ్వక యతప్పలేదు బ్రహ్మకు.ఆ వర బలంతో పట్టణాలతో సహా సంచరిస్తూ లోకాలన్నింటా కల్లోలం సృష్టిస్తున్నారు.వివిధ లోకవాసులు బ్రహ్మకు మొర పెట్టుకున్నారు.వరం ఇచ్చింది తానే కాబట్టి ఏమీ చేయలేనన్నాడు.విష్ణువు దగ్గరకు వెళ్లమని ఉపాయం చెప్పాడు.విష్ణువుకూడా తనకా శక్తి లేదని,వారిని వెంటబెట్టకుని శివుడి దగ్గరకు వెళ్లాడు.దేవతలందరూ సహకరిస్తే తానీపని చేయగలనన్నాడు శివుడు. ఆ మాటతో భూమి రథం కాని రథంగా మారింది.మేరు పర్వతం విల్లుకాని విల్లుగా,ఆదిశేషువు అల్లే తాడుకాని తాడుగా,శ్రీమహావిష్ణువు బాణంకాని భాణంగా మారారు.వీరందరి సమాహార శక్తితో శివుడు త్రిపురాసురులను సంహరించాడని,అందువల్ల ఆ పేరు వచ్చిందని పురాణ కథనం.

# జోరుగా పీడీఎస్ దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతున్న పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతుంది. ఈ దందాను కొనసాగించే మాఫియా గ్రామాల్లోని అమాయక ప్రజల అవసరాన్ని ఆసరాగా తీసుకుని కొంతమంది ఏజెంట్లను పెట్టకుని కిలోకు రూ.10 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేస్తూ దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ప్రధానంగా ఈ బ్లాక్ మార్కెట్ దందా భువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెం కేంద్రంగా సాగుతుంది. జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో రేషన్‌బియ్యం పంపిణీ చేసే సమయాల్లో కొంతమంది ఏజెంట్లు నూకలు కొనుగోలు చేస్తామంటూ గ్రామాల్లో తిరుగుతూ పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ దర్జాగా తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని కొంతమంది రైస్ మిల్లర్లు బ్లాక్ దందా ద్వారా సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రజా పంపిణీ వ్యవస్థకు అంటగట్టేందుకు పావులు కదుపుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. జిల్లాలో 515 రేషన్‌షాపుల ద్వారా 2,03,128 మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు అంత్యోదయ కార్డుల కింద మరో 13,712 రేషన్‌కార్డుల ద్వారా సుమారుగా 6,59,938 యూనిట్లకు ప్రతి నెల సుమారుగా 39,768 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ జరుగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా పేదల కడుపు నింపాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అధికారుల కళ్ళుగప్పి ప్రత్యేక వాహనాల్లో గ్రామాల్లోని ప్రజల అమాయకాన్ని ఆసరాగా చేసుకుని కొనుగోలు చేసిన రేషన్‌బియ్యాన్ని కాటా వేసి వాహనాల్లో దర్జాగా రవాణా జరుగుతున్నా మొక్కుబడిగా దాడులు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ రాకెట్ ప్రధానంగా చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, తుర్కపల్లి, రాజాపేట, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, గుండాల తదితర మండలాల్లో తరుచూ రేషన్‌బియ్యాన్ని దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. కొంతమంది ఇచ్చిన సమాచారం మేరకు సంబంధిత అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసినా రేషన్‌బియ్యాన్ని పక్కదారి పట్టించే మాఫి ఏజెంట్లపై కేసులు నమోదు చేసిన నామమాత్రపు పెనాల్టీలే పడుతుండడంతో తిరిగి రెండు చేతులా ఆదాయాన్ని ఆర్జించే పీడీఎస్ బియ్యం సేకరణను తిరిగి యధావిధిగా తమ వ్యాపారాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. రాజాపేట మండలంలోని కొన్ని గ్రామాల పీడీఎస్ బియ్యాన్ని సేకరించే ఏజెంట్లు అనతికాలంలోనే లక్షల రూపాయలకు పడగలెత్తుతున్నారంటే ఏ స్థాయిలో పీడీఎస్ బియ్యం దారిమళ్ళితుందో స్పష్టంగా అర్థం అవుతుంది. గత మూడు రోజుల క్రితం వలిగొండ మండల పరిధిలోని ఒక రైస్ మిల్లు యజమాని బ్లాక్ మార్కెట్ ద్వారా సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ సివిల్‌సప్లై అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన విషయం పాఠకులకు



విధితమే. యాదాద్రి జిల్లాలో పేదల దరికి చేరాల్సిన పీడీఎస్ బియ్యం మిల్లుల్లో రీసైక్లింగ్ చేస్తున్న దందాకు నిలువెత్తు నిదర్శనం వలిగొండ మండలంలో చోటుచేసుకునే సంఘటన ఒక మచ్చుతునక మాత్రమే. ఇదిలా ఉండగా … యాదాద్రి జిల్లా ఏర్పడ్డనాటి నుంచి 88 రేషన్‌షాపులపై, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్దిదారుల దరికి చేరాల్సిన పీడీఎస్ బియ్యాన్ని దారి మళ్ళిస్తున్న మాఫియా ఏజెంట్ల గుట్టును రట్టు చేసి 580 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి 2662 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా సివిల్‌సప్లై అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీడీఎస్ ధరకు కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని కిలో రూ.10చొప్పున కొనుగోలు చేసిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో రూ.20 నుంచి రూ.24ల చొప్పున అమ్ముతుండడంతో అనతికాలంలోనే రేషన్‌బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న మాఫియా ఏజెంట్లను లక్షల రూపాయలకు పడగలెత్తుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు పేదల దరికి చేరాల్సిన పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే అందుకు బాధ్యులైన వ్యక్తులపై అవసరం అనుకుంటే పీడీ యాక్టు కేసులు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన యాదాద్రి జిల్లాలో మాత్రం కొంతమంది అక్రమార్కులపైన మాత్రమే పీడీ యాక్టును నమోదు చేస్తూ అసలైన వ్యక్తులు వదిలిపెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు జిల్లాలో కొంతమంది రేషన్‌డీలర్లు లబ్ధిదారులకు రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయకుండా డబ్బులిచ్చి బయోమెట్రిక్ విధానంలో వేలుముద్రలు తీసుకుని పంపిణీ చేస్తున్నట్లు గణాంకాలు సృష్టిస్తూ దొడ్డిదారిన రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసే మాఫియా ఏజెంట్లకే గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా రేషన్‌బియ్యం పక్కదారి పట్టకుండా విజిలెన్స్ శాఖ, సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి అక్రమార్కుల గుండెల్లో ఏ మేరకు నిద్రపోతారో వేచి చూడాల్సిందే. కాగా 2016లో 3, 2017లో 25, 2018లో 34, 2019లో 81, 2020లో 69, 2021లో 106, 2022లో 120, 2023లో 69, 2024లో సంవత్సరంలో పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుండగా సంబంధిత అధికారులు దాడులు చేసి 73 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నా రేషన్‌బియ్యాన్ని పక్కదారిపట్టిస్తున్నా మాఫియా ఏజెంట్ల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది.

# జిల్లాలో సదర్ సమ్మేళన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

యాదవ కులస్తుల ప్రముఖులతో నిర్వహించిన సదరన్ సమ్మేళన్ సన్నాక సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సదరన్ సమ్మేళన్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది, జిల్లాలో సదర్ సమ్మేళన్ ఉత్సవాలను నిర్వహించుటకు గాను యాదవ కులస్తుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి సదర్ ఉత్సవాలను ఏ విధంగా నిర్వహించాలి, ఉత్సవాలు నిర్వహించే తేదీ. స్థలము గురించి చర్చించారు. అందరు సమావేశం ఏర్పరచుకొని కుల పెద్దలతో కమిటీ వేసుకొని తెలుపవలసిందిగా అదనపు కలెక్టర్ సంబంధిత కుల పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ బోర్డు సభ్యులు చేవిటి వెంకన్న, డా.,రామ్మూర్తి, సి.హెచ్. వెంకన్న యాదవ్, లింగమంతుల దేవస్థానం మాజి చైర్మన్ కోడి సైదులు యాదవ్, పల్లెబోయిన నరసయ్య యాదవ్, యాదవ ఉద్యోగుల ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ మట్టపల్లి రాము యాదవ్, వజ్జా వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయాలి

*గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :*

మండలంలోని ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు గురువారం మండలంలోని కీతవారిగ గూడెం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం బృందంతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో 500 బోనస్ ఇస్తానని చెప్పేసి ఇప్పటికీ రైతాంగం 50 వరి ధాన్యం చేతుల్లోకి వచ్చి నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. పండిన పంటకు సరైన ధర మిల్లర్ల నుండి లభించకపోవడంతో రైతులు ఇటు వ్యాపారస్తులకు అమ్ముకోలేక అటు ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేయకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఐకెపి కేంద్రాల నిర్వాహకులు ఇంకా ఆర్డర్స్ రాలేదు ఈరోజు వస్తాయి రేపు వస్తాయని సమాధానం రావటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమవుతుందే తప్ప చేతల్లో లేదని యాకూబ్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, యామగాని వెంకటేశ్వర్లు, యల్లావుల నారాయణ, మీసాల మట్టయ్య, రావిరాల శీను తదితరులు పాల్గొన్నారు

## ధాన్యంట్రాక్టర్లతోభారీగాస్తంభించినట్రాఫిక్..

*నేరేడుచర్ల, నవంబర్14(ప్రభాతవార్త).*

మిర్యాలగూడ రైస్ మిల్లులకు ధాన్యం విక్రయించడం గురువారం సాయంత్రం రైతులుభారీ సంఖ్యలో ధాన్యం ట్రాక్టర్లతో రావడంతో మిర్యాలగూడ కోదాడ జాతీయ రహదారిపై నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది,ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్ల విధానం అమలు చేయడంతో నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి పెన్ పహాడ్ తదితర మండలాల నుండి ధాన్యం ట్రాక్టర్లు అత్యధిక సంఖ్యలో రావడంతో వాహన చోదకులు తీవ్ర ఇక్కట్లకు గురైనారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధాన్యం ట్రాక్టర్లు ప్రధాన రహదారి వెంట సుమారు కిలోమీటర్ దూరం బారులు తీరాయి. మరి కొంత మంది ధాన్యం ట్రాక్టర్ల డ్రైవర్ల ముందుగా వెళ్లాలని అతి ఉత్సాహంతో రెండవ వరసలో రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలకు ఇబ్బందులు ఏర్పడి ప్రధాన రహదారిపైన సుమారు ఐదు వరసల ట్రాఫిక్ స్తంభించడంతో సుమారు గంట సేపు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవిందర్ చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు, మరో కొద్ది రోజులు పాటు ముమ్మురంగా వరి కోతలు సాగే అవకాశం ఉన్నందున ధాన్యం ట్రాక్టర్లకు వెంట వెంటనే టోకెన్లను అందించి మరోసారి ట్రాఫిక్ స్పందించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## బాలల దినోత్సవం కానుకగా పాఠశాల విద్యార్థులకు ఆర్థికసాయం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్14, ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనివాసపురం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పారుపల్లి చంద్రశేఖర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులు ఆంగ్ల బాష నందు నైపుణ్యం పెంపొందించు కోవాలని అన్నారు . విద్యార్థులకు ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీలకు రూ 5 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుప్పాల రామమూర్తి కి అందజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. రమేష్ రెడ్డి, కే. శివకుమార్, జే కమల తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు

ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 14:** ప్రస్తుత వానాకాలం సీజన్ కు గాను మిల్లర్లు రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో గత నాలుగైదు రోజులుగా మిల్లర్లు రైతుల వద్ద ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు ఎమ్మెల్యే గురు వారం వజ్రతేజ రైస్ క్లస్టర్ మిల్లులో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు ఎవరైనా ధాన్యం కొనమంటే తనకు వెంటనే తగిన సమాచారం ఇవ్వాలని అట్టి రైతులకు మద్దతు ధర దక్కేంత వరకు వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. ఆయకట్టులో వరి కోతలు ఊపందుపోవడంతో ఆయా మిల్లర్లకు ధాన్యం పెద్ద ఎత్తున వచ్చిందని ఇట్టి పరిస్థితిని మిల్లర్లు అర్థం చేసుకొని రైతులకు సహకరించాలని సూచించారు. తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు కొనని రైతు మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సమీక్ష సమావేశాలు నిర్వహించామని ఒక్క రైతుకు కూడా ఇబ్బంది కలగవద్దని ఆదేశించారు. తక్కువ తేమ శాతం ఉన్న ధాన్యాన్ని మానవతా దృక్పథంతో మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గౌస్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు



## నేరాలు-దారుణాలు

### చెట్టు మొద్దు మీద పడి వ్యక్తి మృతి

*కోదాడ, నవంబర్ 14, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు చెట్టు మొద్దు మీద పడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జక్కంపూడి కొండయ్య( 52) గ్రామంలో చెట్టు కొట్టే పనికి వెళ్లినట్లు తెలిపారు పనిచేస్తున్న క్రమంలో ఒక చెట్టు మొద్దు మీద పడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు

### విద్యుత్ షాక్ తో గేదె మృతి

సుమారుగా 80వేలు నష్టపోయిన రైతు

మూగ జీవాలను బలికొంటున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు


అధికారులు ట్రాన్స్ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు



**పెద్ద అడిశర్లపల్లి 14నవంబర్ ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గేదె మృతి చెందిన సంఘటన గుడిపల్లి మండలం లోని ఆంజనేయపురం గ్రామంలో గురువారం నాడు చోటు చేసుకుంది, బాధిత రైతు నిమ్మల శ్రీనివాస్ రెడ్డి రోజువారి మాదిరిగానే గేదెను మేతకు తీసుకెళ్లారు, వ్యవసాయ పొలం మధ్యలో కరెంటు ట్రాన్స్ఫార్మర్ దగ్గర మేత మేస్తుండగా ప్రమాదవశాస్తూ కరెంటు తీగలు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది, విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలోనూ వ్యవసాయ పొలాలలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడం వలన చాలా మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, వారం రోజుల్లోనే మండలంలో ఇది రెండో సంఘటన గా చోటు చేసుకుంది, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు పొంచి ఉన్న ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ చర్యలను చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు,సుమారు 80 వేలు నష్టపోయినట్లు రైతు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, తమ కుటుంబానికి జీవనాధారం కోల్పయామని,ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు,

## పేరూరు శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 14:*



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శివాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గురువారం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడిలోని సేనేరును బాగు చేయించాలని ఎమ్మెల్యే జై వీరును స్థానిక నాయకులు కోరగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మండల నాయకులు, స్వాములుపాల్గొన్నారు.

## ఆదర్శ రైతుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**పెద్ద అడిశర్లపల్లి 14నవంబర్ ప్రభాతవార్త** మండలంలో ఆదర్శ రైతుల నూతన కమిటీ ఎన్నిక గురువారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఆదర్శ రైతుల నూతన అధ్యక్షులుగా యర్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా లోకసాని రాంరెడ్డి,ఉపాధ్యక్షులుగా పులి కుశలయ్య, జానపాటి అంజయ్య, కావలి కృష్ణయ్య, సహాయ కార్యదర్శులుగా రాయనబోయిన శీను, నారాయణదాసు వెంకటేశ్వర్లు, మునావత్ రవీందర్, కోశాధికారిగా సాతిరి సాయన్న, కమిటీ సభ్యులు రామావత్ వాలు, వరకాల జగన్మోహన్ రెడ్డి, మండల చంద్రయ్య, రామావత్ శ్రావణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యర్ర యాదగిరి మాట్లాడుతూ మండలంలోని ఆదర్శ రైతుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా ముందుండి పనిచేస్తామని వారు అన్నారు, మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు,

## మల్లయ్య మృతి బాధాకరం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**పెద్ద అడిశర్లపల్లి (దేవరకొండ) 14నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పులిజాల వెంకటయ్య తండ్రి పులిజాల చిన్న మల్లయ్య మరణించడం చాలా బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పులిజాల చిన్న మల్లయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,బాధిత కుటుంబానికి పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ యువజన కాంగ్రెస్ నేత కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ , సీత్య నాయక్,మాజీ సర్పంచులు పాండు నాయక్,నారాయణ నాయక్,విజయ్ నాయక్,మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్,గ్రామస్థులు లాలయ్య, ఎల్లయ్య,ముత్యాలు,కిరణ్,మల్లేష్, రాఘవేందర్,వీరయ్య,బద్దు యువ నాయకులు బాబు రామ్ నాయక్,చందంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రాథోడ్ తదితరులు ఉన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

: ఎస్ఐ సతీష్ రెడ్డి



**హాలియా, ప్రభాత వార్తా, నవంబర్ 14:** నేటి బాలలే రేపటి పౌరులని బాలలంతా క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలను చేరాలని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని లక్ష పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్స వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ఆటల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా సంప్రదాయ వస్త్ర ధారణలో చిన్నారులు రకరకాల వస్త్రధారణలతో భారతీయ సంస్క ృతికి అద్దం పట్టేలా అందర్నీ మంత్రముగ్ధులని చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విజయభాస్కర్ రెడ్డి, సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్14, ప్రభాతవార్త:*

వివాహిత అదృశ్యం అయిన ఘటన పై గురువారం హుజూర్‌నగర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది.ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మటంపల్లి మండలం బక్కమంతుల గూడెం గ్రామానికి చెందిన వల్లపుదాసు రేణుక(19) ను హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన కారింగుల సందీప్ తో సుమారు పది నెలల క్రితం వివాహం జరిపించారు . ఇదిలా ఉండగా ఆగస్టు 13 న అత్త మామలతో కలిసి పొలం పనులకు వెళ్లింది . మధ్యాహ్నం బోజనం తీసుకువస్తానని పొలం నుంచి ఇంటికి వచ్చింది. అప్పటి నుంచి కనపడకుండా ఎటో వెళ్లిపోయింది . రేణుక ఆచూకీ కోసం బంధువులు ,తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త కారింగుల సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు . తన భార్య గ్రామానికి చెందిన పొట్టేపంగు కిషోర్ పై అనుమానం ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు . మహిళా ఆచూకీ తెలిసిన వారు 8712686012, 8712686051 తెలపాలని వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు ఎస్ ఐ ముత్తయ్య తెలిపారు.


**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**

**Case No. 175/MSEFC/2024**

Dispute Between:

**M/s. Bhagirath Inks Pvt Ltd,** 16/D, IDA Kattedan, RR District-500077. **...CLAIMANT**

Vs

**M/s. Rainbow Polymer Industries,** Sy.No.1322, Lingagiri Road, Huzurnagar, Suryapet-508204. **...RESPONDENT**

**NOTICE**

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M). Ranga Reddy District -Pin code-501510 on **16.11.2024 at 3.00 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.

**//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//**

# లక్ష సాధనలో దూసుకెళ్తున్న గురుకుల బాలికలు

సమస్యల పరిష్కారానికి హామీ
గురుకుల విద్యాభివృద్ధికి ప్రత్యేక పథకాలు
ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల ఏర్పాటుతో ప్రయోజనం
గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాలి
కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు నల మాద పద్మావతి రెడ్డి, మందుల సామేలు





**నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త.** గురుకుల పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులు పాఠశాలలను సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధనలో దూసుకెళ్తున్నారని కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు నలమా ద పద్మావతి రెడ్డి, మందుల సామేలు అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సమావేశంలో గురువారం వారు పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కా రానికి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. గురుకుల విద్య అభివృద్ధికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుకు కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గురుకుల విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. కలెక్టర్లు, ఎస్పీ, డాక్టర్లు, ఇంజనీర్లు, సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులుగా తయారు కావాలన్నారు. నడిగూడెంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసేందుకు సొసైటీ అధికారులతో మాట్లాడుతామని అన్నారు. గురుకుల పాఠశాలలు కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగా తయారు అయ్యాయని అన్నారు. గురుకులాలను బలోపేతం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒకే కాంప్లెక్స్లో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ విద్యార్థులు చదువుకోవచ్చు అన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. బహుమతులను ప్రధానం చేశారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలను జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పట్టు శాలువాలతో సన్మానించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ విద్యా రాణి, డిసిఒ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, ప్రిన్సిపాల్ ఝాన్సీ, పద్మ, అరుణకుమారి, వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, మాజీ సర్పంచి గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్ , పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు నరసయ్య, పాఠశాల అధ్యక్షుడు బాణాల నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి కోసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త.*

నడిగూడెం పోలీసు స్టేషన్లో గురువారం మండలంలోని వరి కోత మిషన్ల యజమానులు, డ్రైవర్లు మరియు ఏజెంట్ల తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. వరి పంట కోసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, గింజ పూర్తిగా ఎండిన తరువాత మాత్రమే కోతలు చేయాలి అని, వరిలో తాలు, పొల్లు రాకుండా ఉండటానికి వరి కోత యంత్రాన్ని నడిపే పద్ధతులు బ్లోయర్, గేర్లు మరియు స్పీడ్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. వరి ధాన్యాన్ని తరలించేటప్పుడు ఎక్కువ ఎత్తులో లోడ్ చేయరాదు కరెంటు షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే అందరూ రైతులు తమ సన్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మకం జరపడం ద్వారా ప్రభుత్వ మద్దతు ధర దానితో పాటుగా 500 రూపాయలు బోనస్ కూడా వస్తుందని తెలియపరిచినారు. పచ్చిగా ఉన్న వరి ధాన్యాన్ని పోయడం వల్ల మాచర్ రాకుండా రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున పచ్చిధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కోయరాదని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాశీల్దార్ గారు, ఎస్సై గారు, మండల వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్ ,రీశి తిశిలీ పాల్గొన్నారు .



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*చిలుకూరు, నవంబర్ 11 ప్రభాతవార్త :*



మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా (బాలల దినోత్సవం) పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈసందర్భంగా ఎంఈవో యం,గురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏఏ పాత్రలు పోషించారో భవిష్యత్‌లో ఆ లక్ష్యాలను చేరుకోవాలని కోరారు, విద్యార్థులు వివిద వేశాదారణలో పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృత కార్యక్రమాలను చూసి గ్రామ పెద్దలు అభినందించారుఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

*చిలుకూరు, నవంబర్ 11 ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు టిడిపి ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. గురువారం మండలకేంద్రంలోని పాత చిలుకూరులో టిడిపి సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొండా సోమయ్య మాట్లాడుతూ టిడిపి పచ్చజెండా ఎల్లపుడు ప్రజల గుండెలో ఉంటుందని, నందమూరి తారక రామారావు స్థాపించిన స్థాపించిన టిడిపి రాబోవు రోజుల్లో పూర్వవైభవం రావడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వ మోదును చేసుకొని పార్టీ ఇచ్చే బీమాను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాతులూరి గుర్వయ్య, కొల్లు సత్యనారాయణ, తదితరులున్నారు.

## కోదాడ





## మేనేజ్మెంట్ పీ.జీ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

*కోదాడ , నవంబర్ 14, ప్రభాతవార్త*

స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ పీజీ అటానమస్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఎం.ఏ తెలుగు, ఎంఏ రాజనీతి శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి మేనేజ్మెంట్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను మంజూరు చేయాలి

*కోదాడ నవంబర్ 14 ప్రభాతవార్త:*



లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలి అని టిఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక సదుపాయాలను కల్పించి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కోదాడ నవంబర్ 14 , ప్రభాతవార్త :*

కోదాడ పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12: 00 వరకు, కోదాడ టౌన్ 3 అండ్ కోదాడ టౌన్ 4 కె.వి. ఫీడర్ కింద చెట్ల కొమ్మలు, తొలగించుటకు, నయ నగర్ , సబ్ స్టేషన్ వెనుక, శ్రీ రంగ పురం, లక్ష్మి పురం కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ నరసింహా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే విద్యుత్ అంతరాయం కు వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## ఆకట్టుకున్న బాలల దినోత్సవం వేడుకలు

**నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త.** నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవం పురస్కరించుకొని గురువారం పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులు గాంధీ నెహ్రూ అంబేద్కర్ ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమ దేవి, మదర్ తెరిసా, మిలటరీ ఆర్మీ వేషధారణ లో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు దేశ నాయకులు త్యాగనిరతి చాటుకున్న మహానుభావుల గురించి తెలుసు కోవడంతో పాటు వారి వేషధారణలో ప్రదర్శన నిర్వహించడం అభినంద నీయం అన్నారు. ప్రదర్శనలో ఆకట్టుకున్న చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్, బి మహేష్ బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యా యులు వీరయ్య, సైదులు, రాంబాబు,రమ్య, వైదేహి, మల్లిక, కరుణ, నాగమణి, లక్ష్మి, జ్యోతి, రజియా, దీనా, వీరకుమారి పాల్గొన్నారు.



# విద్యార్థులు సత్‌ప్రవర్తనతో మెలగాలి

...పగడాల సైదులు

*తిరుమలగిరి(సాగర్),14నవంబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పగడాల సైదులు యాదవ్ విచ్చేసి ఈ వేడుకలలో భాగంగా సుమారు 25 వేల రూపాయలతో పాఠశాలకు సంబందించి ఫర్నీచర్ సామాగ్రిని ఎంఈవోకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఉపాద్యాయులపట్ల, పెద్దలపట్ల సత్ర్పవర్తనతో మెలగాలన్నారు. అందరినీ గౌరవిస్తూ ఉత్తమ భావిపౌరులుగా మెలగాలని అన్నారు. అదేవిదంగా ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు బహుమానం అందిస్తామని తెలిపారు. చదువులో పోటీ పడి చదవి మంచి ర్యాంకు సాధించాలని,



పాఠశాలకు ,ఉపాద్యాయులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాలకు జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని అన్నారు. అనంతరం సైదులును ఉపాద్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు అమృత్తయ్య, జార్జ్, పిడి సత్యనారాయణ రామ్, వినయ్ కుమార్ సాయిబాబా, భాను ,లక్ష్మీరామ్, కుమార స్వామి, పుట్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అనిత, శైలజ, అటెండర్ జానీపాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*మునగాల నవంబర్ 14 ప్రభాతవార్త*



మునగాల మండలం పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ గారి పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆటపాటలు ,క్విజ్ అహల్లాదకరమైన వాతావరణంలో నిర్వహించి పిల్లలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సతీష్ కుమార్, సహోపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ వి. నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు విద్యార్థులందరికీ నోటు పుస్తకములు బహుకరించటంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల యొక్క భవిష్యత్తు తరగతి గదిలోనే ప్రారంభమవుతుందని, మన దేశ తొలి ప్రధాని వ్యాఖ్యానించిన అంశాలను ప్రస్తిస్తూ ఆ గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై, తల్లిదండ్రులపై, సమాజంపై ఉంటుందని, నేటి బాలురే రేపటి భావి భారత పౌరులుగా దేశానికి దిక్సూచిగా దిశా నిర్దేశం చేయగలరని, విజ్ఞాన దీపికలు కాగలరని, బాల్యము క్రమశిక్షణతో ఆటపాటలతో ఆనందకరంగా విజ్ఞానదాయకంగా ఉండాలని తెలియజేసినారు.

# కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు ఎన్నో ఆశలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ధానాన్యన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని, వీటిలో ఎటువంటి జాప్యం కానీ అవకతవకలు కానీ జరకుండా చూడాలని నల్లగొండ డిఆర్‌డి పీడి వై.శేఖర్ రెడ్డి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మండలంలో చౌడంపల్లి, బ్రాహ్మణ వెల్లెంల, కొండపాక గూడెం, అమ్మనబోలు, నెమ్మాని కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పుస్తకాల తనిఖీ , లారీల రాకపోకలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్లను బాగా నిర్వహించి కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం ఆర్ శ్రీదేవి, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రమేష్, రమాదేవి, సిఆర్‌పి , వివోఏలు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

*చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వికాస్ గ్రామర్ హై స్కూల్ లో గురువారం దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గరిషె వెంకటేశం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆగ్రామానికి చెందిన ఎంజేబీ రియల్ ఎస్టేట్ వ్యాపారి మొహమ్మద్ వాజీద్ విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లతో పాటు పలు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేహాస్, శ్రీనివాస్, దామోదర్, అలివేలు, సుష్మ, సంధ్య, కీర్తి, రూహి తదితరులు పాల్గొన్నారు.

# కథల పోటీల్లో గుండ్రాంపల్లి విద్యార్థిని ప్రతిభ

## రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందిన సాహసం కథ



**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథల పోటీలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సీమ హన్సిక రచించిన ఖిసాహ సంఖి కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైంది. హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో గురువారం జరిగిన కార్యక్రమంలో హన్సికకు తెలంగాణ సంగీత అకాడమీ ఛైర్పర్సన్ పుంజాల అలేఖ్య, ప్రముఖ కవి అందెశ్రీ చేతుల మీదుగా నగదు, ప్రశంసా పత్రంతో పాటు మెమోంటో, కథల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా హన్సిక మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన తెలుగు భాషోపాధ్యాయురాలు, రచయిత్రి డాక్టర్ ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హన్సికను ఆపాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం మసరం శ్రీనివాస్, తెలుగు భాషోపాధ్యాయురాలు డాక్టర్. ఉప్పల పద్మ, సాహితీవేత్తలు పెరుమాళ్ళ ఆనంద్, ప్రముఖ చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, తెలంగాణ సాహితీ ఉపాధ్యక్షుడు బూరుగు గోపికృష్ణ, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# వెంకమ్మకు నివాళులు అర్పించిప ఉషయ్య



**నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త** మండలంలోని ఎనుగులదొరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పన్నాల రాజి రెడ్డి అమ్మమ్మ సామ వెంకమ్మ అకాల మరణం చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పులిజాల నర్సింగరావు, సీనియర్ నాయకులు పన్నాల యాదగిరిరెడ్డి, గోపాల్‌రెడ్డి, గుర్రెడ్డి నర్సి రెడ్డి, పన్నాల కృష్ణారెడ్డి, మద్ది నర్సిరెడ్డి , పన్నాల దయాకర్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వివిఎస్ఆర్ విద్యార్థిని ఎంపి క

*..హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:..*



జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు హాలియా మున్సిపాలిటీలోని వివిఎస్ఆర్ పాఠశాలకు. చెందిన పదో తరగతి విద్యార్థి ఎండి అఫ్ష ఎంపికయ్యారు. నవంబర్ 3, 4, 5 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికై నవంబర్ 16 ,17 ,18, 19 తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, పాఠశాల ఇంచార్జ్ సికే అనీష్ కుమార్, పిఈటి సాయిరాంరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఛాయా సోమేశ్వర ఆలయంలో జ్వాల తోరణానికి ఏర్పాట్లు పూర్తి

*నల్లగొండ నవంబర్ 14 ప్రభాతవార్త*



కార్తీక మాసం పురస్కరించుకొని నల్గొండ పట్టణంలోని పానగల్ లో ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం శుక్రవారం రోజున నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ గురువారం తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున రాత్రి 7 గంటలకు ఛాయా సోమేశ్వర ఆలయంలో జ్వాల తోరణాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జ్వాలతోరణానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి , మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాపోలు బాలకృష్ణ, ఇన్స్పెక్టర్ సుమతి, గంట్ల భరత్ రెడ్డి, మరియు ఆలయ అర్చకులు అజయ్ కుమార్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# కోతమిషన్ యజమానులకు డ్రైవర్లకు అవగాహన సదస్సు



**మునగాల నవంబర్14 (ప్రభాతవార్త)** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యలయం లో గురువారం కోతమిషన్ యజమానులకు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తహసిల్దారు ఆంజనేయులు మాట్లాడుతూ వరి పంట కోసేటప్పుడు గింజ పూర్తిగా ఎండిన తరువాత మాత్రమే కోతలు చేయాలి అని, వరిలో తాలు, పొల్లు రాకుండా ఉండటానికి వరి కోత యంత్రాన్ని నడిపే పద్ధతులు బ్లోయర్, గేర్లు స్పీడ్ ల గురించి డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు రైతులు తమ సన్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మకం జరపడం ద్వారా ప్రభుత్వ మద్దతు ధర దానితో పాటుగా 500 రూపాయలు బోనస్ కూడా వస్తుందని, పచ్చిగా ఉన్న వరి ధాన్యాన్ని పోయడం వల్ల మాచర్ రాకుండా రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున పచ్చిధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కోయరాదని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈవోలు, ।రేశి శితిదిలీ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు




# గాంధీజీలో ఘనంగా బాలల దినోత్సవం

..బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం

...ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు

**చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:** అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు అన్నారు.స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు నవంబర్ 14 నెహ్రూ జన్మదినం సందర్భంగా గురువారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని పసి పిల్లల మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటారని,అలాగే మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు.నెహ్రూకు పిల్లతో ఉన్న బాంధ్య వ్యాన్ని తెలుపుతూ ఈ వేడుక జరుపుకుంటారన్నారు. పిల్లను నెహ్రూను చాచా నెహ్రూ అన ప్రేమగా పిలిచేవారని అన్నారు.భారత తపాలాశాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్లను విడుదల చేస్తుందని తెలిపారు.ప్రతి



విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు.దేశనాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు.వారు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య,విజయకుమారి,తరుణ్ మాస్టర్,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో మిర్యాలగూడ బహిరంగ సభను జయప్రదం చేయాలి

..బండ శ్రీశైలం



**చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:** డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభకు ఇంటికో మనిషి,ఊరుకోబండి చలో మిర్యాలగూడకు తరలి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.గురువారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభ కరపత్రికను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినాటినుండి అనుసరిస్తున్న ఆర్థిక విధాలవల్ల పారిశ్రామిక,వ్యవసాయరంగా తీవ్రంగా దివాలా తీసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు మెనిఫెస్టోలో ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేయాలని అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు.మోడీ ప్రభుత్వంలోని ఎన్డీఏ జమిలీ ఎన్నికలను తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని, ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మోడీ ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తుందని,మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలమధ్య విద్వేషాలను రెచ్చగొడుతందని దీనిపై భవిష్యత్తులో ప్రజలను సమీకరించి చైతన్యం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిపిఎం బోడంగిపర్తి గ్రామశాఖ కార్యదర్శి గౌసియాబేగం, నాయకులు ఈరటి వెంకన్న,గిరి, సైదులు,జాంగీర్,పాల్గొన్నారు.

# సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

...ఫుడ్ కార్నివాల్

**చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:** భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూజయంతి సందర్భంగా గురువారం సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవాన్ని నెహ్రూ చిత్రపటానికి పూలమాలను అలంకరించి ఘనంగా నిర్వహించారు.పౌష్టికాహారం లోపం వల్ల చిన్నారులలో ఎదుగుదల తక్కువగా ఉండటం మొదలగువాటి గురించి తెలియజేస్తూ బాలల దినోత్సవం సందర్భంగా పౌష్టికాహారం గురించి తెలియ జేయడం కొరకు పాఠశాలలో విద్యార్థులచేత చేయించిన వంటల గురించి వివరిస్తూ వాటిని ఏవిదంగా,ఎంత మోతాదులో స్వీకరించాలో తెలియజేస్తూ ఫుడ్ కార్నివాల్‌ను ఘనంగా నిర్వహించారు.అదేవిదంగా పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ షోలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిద వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలత ద్వారా అలరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలంటే ఎంతో



ఇష్టమని,అందుకే వారి జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇందులోభాగంగా నిర్వహించిన కార్నివాల్ ద్వారా పిల్లల్లో పౌష్టికాహారం గురించి తెలియజేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఫ్యాన్సీ డ్రెస్ షోలో అలరించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి సుష్మ,రవికాంత్,లతీఫ్‌పాషా,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్రిగూడ నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం.కృష్ణారెడ్డి

*మర్రిగూడ,14నవంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ నూతన ఎస్ఐగా ఎం.కృష్ణారెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన కె.రంగారెడ్డిని నల్లగొండ హెడ్‌క్వార్టర్స్‌కు ఎటాచ్ మెంట్ చేశారు. నల్లగొండ హెడ్‌క్వార్టర్స్ నుండి ఎం.కృష్ణారెడ్డి మర్రిగూడకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని అన్నారు.విధినిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు.

# ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవి

*మునుగోడు,14నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు నూతన ఎస్ఐగా ఇరుగు రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు.రాజకీయ నాయకులను,మధ్యవర్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానని ,శాంతి భద్రతల పరిరక్షకు కృషి చేస్తానని అన్నారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు.సమాచారం అందించినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.విధినిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేదిలేదని అన్నారు.

# ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు మృతి

*మర్రిగూడ,14నవంబర్,ప్రభాతవార్త:*

వివాహ వేడుకకు వచ్చిన యువకుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన మండలంలోని కొండూరు గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంవరంగల్ జిల్లాకు చెందిన బాలచందర్(25) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో జరిగే వివాహ వేడుకకు బుధవారం స్నేహితులతో వచ్చాడు.గురువారం ఉదయం స్నానం చేయడానికి స్నేహితులతో కలిసి కొండూరు సమీపంలో ఉన్న శివన్నగూడెం రిజర్వాయర్‌కోసం తవ్విన కాలువలోకి దిగారు.కాగా ఈత రాని బాలచందర్ ఒడ్డున ఉండి స్నానం చేస్తుండగా, ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయాడు. స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.ఈత రాకపోవడంతో బాలచందర్ కాలువలో మునిగి చనిపోయాడని తెలిపారు. బాలచందర్ తల్లి తండ్రి చిన్నప్పుడే మృతి చెందారని స్నేహితులు తెలిపారు.ఘటనాస్థలానికి మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టై బెల్టు, ఐడికార్డులు బహుకరణ

*చింతపల్లి,14నవంబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం కుర్మేడు ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భందా కుర్మేడు గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టు,ఐడి కార్డులను తన సొంత ఖర్చులతో గురువారం విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.గ్రామాలలో ఉన్నటువంటి బడిఈడు పిల్లలను సమయానికి పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులను కోరారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి చదవడం, వినడం, రాయడం, మాట్లాడటం, స్కిల్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచేవిదంగా నాణ్యమైన విద్యను అందించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయురాలు స్రవంతి,శశికళ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 14




భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించు కుని బాలల దినోత్సవాన్ని గురువారం సాగర్ హిల్ కాలనీ పైలాన్ కాలనీలలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహచారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా హిల్ కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో చాచా నెహ్రూ వేషధారణతో ఉన్న విద్యార్థికి కేక్ కట్ చేయించి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నాగమణి, హసీనా, మల్లికా, నిహారిక, స్నేహలత, హుస్సేన్ బి, శైలజ తదితరులు పాల్గొన్నారు.




# పక్కాగా సర్వే పనులను నిర్వహించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

*చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య , ఆర్థిక, ఉపాధి రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా ను పక్కాగా, రాజీ పడకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ పరిధిలో నిర్వహించిన సర్వేను తనిఖీ చేశారు. జిల్లాలోనే 61 శాతం సర్వే పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచిన సర్వే నిర్వహించిన తీరును ఆమె పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. కుటుంబ సర్వేను పూర్తిచేసిన ఇండ్లను ఆమె తనిఖీలు చేపట్టారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన రికార్డులను, పత్రాలను పరిశీలించారు. మున్సిపాలిటీలో మొత్తం 26 ఎన్యుమరేషన్ బ్లాక్ లు ఉండగా రిజర్వుతో కలిపి 29 మంది ఎన్యుమరేటర్లు ఉన్నారు. గురువారం వరకు 3831 ఇళ్ళకు గాను 2290 ఇండ్లలో సర్వే ని పూర్తి చేసి 61 శాతం సాధించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. సర్వే చేసిన తర్వాత డేటా ఎంట్రీ, సర్వే పత్రాలను



భద్రపరచిన బీరువాలను ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేను నిర్వహించిన ముగ్గురు ఎన్యుమరేటర్ల ఇండ్లకు వెళ్లి తిరిగి వారితో వివరాలు సరిపోల్చుకున్నారు. మున్సిపల్ కమిషనర్ పి వీరేందర్, తహసిల్దార్ కృష్ణ నాయక్, ప్రత్యేక అధికారి శ్రవణ్ ఎంపీడీవో విశాలాక్షి, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రేవంత్ నీ ఉడుత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు ఎవ్వరు భయపడరు

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14*



ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో ఫోన్ ట్యాపింగ్ తో నాకు ఎటువంటి సంబంధం లేదునకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగ య్యఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు ఇచ్చిన నోటీసులకు ఇవాళ విచారణ కు హాజరైన ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తో నాకు ఎటువంటి సంబంధం లేదు ఫోన్ ట్యాపింగ్ చేయడానికి నేను హోం మంత్రి కాదు డీజీపీ నీ కాదు ఓటుకు నోటు కు కేసులో పట్టపగలు బ్యాగులు మోస్తూ అడ్డంగా దొరికిన నువ్వా నాపై కేసు పెట్టేది రేవంత్ పరిపాలన చేతకాక ప్రతిపక్ష నేతలపైన పోలీసు వ్యవస్థను వాడుకునీ అడ్డగోలుగా అక్రమ కేసులు పెడుతున్నారు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గం మరియు ఎమ్మెల్యే ల నమ్మకం లేక ఎక్కడ తన ముఖ్యమంత్రి కుర్చీ పోతుందో అని భయపడుతూ వారి పై ట్యాపింగ్ చేస్తున్నాడుఇతరుల ఫోన్ ట్యాపింగ్ చేసే అవసరం నాకులేదు గత కొన్ని మాసాలుగా రామన్న పేట లో ఎర్పాటు చేయనున్న రేవంత్ మిత్రుడు అదానీ అంబుజ సిమెంటు కంపెనీ ఏర్పాటు కు నిరసనగా,ఆరు గ్యారెంటీ ల అమలు కోసం పోరాడుతున్న నా పై కక్ష తో ఈ కేసులో ఇరికించాలని ముఖ్యమంత్రి చూస్తున్నాడురేవంత్ రెడ్డి సొంత నియోజవర్గం లో ఫార్మా కంపెనీ ఏర్పాటు ను నిరసిస్తూ రైతులు అక్కడి ప్రజలు నిరసన తెలుపుతుంటే వాళ్ళని నేరస్తులుగా చిత్రీకరిస్తూ జైల్లో వేస్తున్నారు రేవంత్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్రం ఏటీఎం గా మారిందిరాష్ట్రం లో రైతులు ధాన్యం పత్తి కొనుగోలు గాక నానా ఇబ్బందులూ పడుతుంటే రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు బయటి దేశాల్లో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నారుప్రజాపాలన అని చెప్పి పేద కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు రాష్ట్రం లో నడిచేది ప్రజా పాలన కాదు పోలీసుల హింస పాల ననువ్వు ఎన్ని కేసుల అయిన పెట్టుకో ఏమైనా చేసుకో , నాపై కేసులు పెట్టినంత మాత్రాన నీ ప్రభుత్వం పై పెద ప్రజల పక్షాన ప్రశ్నించడం మాత్రం ఆగదు

# నకిరేకల్ పట్టణం శివాలయంలోని పూజారికి అంటుకున్న మంటలు

ప్రమాదవశాత్తు జరిగిన ఘటన.



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14..** రేపు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ రోజు శివాలయం గర్భ గుడిలో ఫ్లోర్ క్లీనర్ కెమికల్ (ఫినాయిల్) తో శుభ్రం చేస్తుండగా, ప్రమాదవశాత్తు రోజు వెలిగించే దీపం మంట పూజారి యొక్క దోతికి అంటుకోవడం జరిగింది. .. దోతిని విప్పుతున్న సందర్భంలో అట్టి మంటలు చేతికి, కాళ్ళకు అంటుకోవడం వలన పూజారి కి స్వల్ప గాయాలు అయ్యాయి. .. పోలీసులకు సమాచారం అందిన వెంటనే పూజారీని చికిత్స నిమిత్తం నకిరేకల్ లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు అడ్మిట్ చేసి చికిత్స చేయడం అందించడం జరుగుతుంది. ప్రస్తుతం పూజారి యొక్క ఆరోగ్యం నిలకడగానే ఉంది ఉన్నది.

# నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14*



ఈరోజు నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని దొడ్డయ్య ఫంక్షన్ హాల్ లో పడదల కృష్ణ దశదిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నదైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో దొడ్డయ్య వంటపాక నక్షత్ పందిరి సతీష్ పాలడుగు నాగేష్ చెరువు పెల్లి సైదులు మట్టి గిరి దాసరి రాము వంటపాక మధు తదితరులు పాల్గొన్నారు

# రైతు సమస్యలు పరిష్కరించాలి

*చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

సకాలంలో వర్షాలు పడక రైతుబంధు అందక పోవడంతో రైతులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చిట్యాల కు వచ్చిన జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠినీ మున్సిపల్ కార్యాలయంలో కలిసి రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఎలాంటి సాగునీటి వసతి లేని మండలంలోని రైతులను కరువు, కాటకాలు శాపంగా మారయని అన్నారు. ఖరీఫ్ సీజన్లో 5 ఎకరాలు పండించే, రైతు ఈసారి కేవలం ఒక ఎకరం తోటే సర్దుకు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. తద్వారా ధాన్యం దిగుబడి తక్కువ వచ్చిందని అన్నారు. రైతు పెట్టుబడికి ఇచ్చే రైతుబంధు డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వ పోవడంతో రైతంగం అప్పుల పాలు



అవుతున్నారని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, లడే రాములు, ఐతరాజు నరసింహ తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

*కేతేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతేపల్లి బాలల దినోత్సవాన్ని మురియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు అలుగుబెల్లి కేశవరెడ్డి, చందా రామ్మూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి. సుశీల, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోష కోలాహలంతో డ్యాన్సులు, ఉపన్యాసాలు, ఆటపాటలతో జరగడం జరిగింది.

# కేతేపల్లి పిఏసిఎస్‌లో సహకార జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:*



71వ సహకార వారోత్సవాలు సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేతేపల్లి నందు సంఘ సభ్యులు బోళ్ళ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంచే 7 రంగుల సహకార పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సహకార గీతాన్ని ఆలపించిన తర్వాత సహకార వారోత్సవాల ప్రత్యేకత మరియు సంఘ కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకొని అధ్యక్షులు ప్రసగించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పదవులలో ఉన్న నాయకులు రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమ మిత్రుడి కూతురు వివాహానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14** నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం పాఠశాల 1993 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరియు అమృత ట్రస్ట్ సంయుక్తంగా 20 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయిన తమ మిత్రుడు కోలా కృష్ణ గారి కుమార్తె శ్రీజ వివాహం సందర్భంగా 87 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి స్ఫూర్తి ప్రదర్శించారు. కీర్తిశేషులు కృష్ణ భార్య లక్ష్మీదేవి, మేన అత్త మావయ్య లు శ్రీదేవి కృష్ణ, తల్లిదండ్రులు వరమ్మ రామయ్య, పోతుల యాదగిరి లకు అందజేసి, 1993 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ప్రతినిధులు మైనంపాటి శ్రవణ్ కుమార్ రెడ్డి, పన్నాల మధు, కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, శేషగిరి, కీసర రవి, జి నరేందర్, వి యల్ సంతోష్, కన్నయ్య, రాంబాబు, అబ్బగోని శ్రీను తదితరులు వివాహానికి హాజరై, నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



# లైబ్రరీ అభివృద్ధికి సహకారం అందిస్తాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

**నల్లగొండ నవంబర్14 ప్రభాతవార్త** నల్గొండ కేంద్ర లైబ్రరీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గా తనవంతు సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పోటి పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ముఖ్యంగా ఈనెల 17 18 తేదీలలో జరగనున్న గ్రూప్3 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు జాగ్రత్తగా పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందాలని అన్నారు. నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, గ్రూప్3 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్లు జాగ్రత్తగా నింపాలని, ముందే మాదిరి పరీక్ష రాయాలని, అలాగే ఓఎంఆర్ సీట్ లో వృత్తాలను 75 శాతానికి పైగా నలుపుగా చేయాలని, అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి జవాబులు పెట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి చీటీలు,



ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువెళ్లకూడదని అన్నారు. పరీక్షా సమయం వృధా చేసుకోకుండా పరీక్ష పైన దృష్టి సారించి మంచి మార్కులు పొంది ఉద్యోగం పొందాల్సిందిగా ఆమె సూచించారు . అనంతరం మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వినోద్ రెడ్డి ,గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మలు కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ జే .శ్రీనివాస్, లైబ్రేరియన్ నాగయ్య,ఉన్నారు

# పరీక్ష కేంద్రాలను పరీక్షకు ఒకరోజు ముందే చూసుకోవాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 14** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అభ్యర్థులు పరీక్ష రోజు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈనెల 17, 18 రెండు రోజులు గ్రూప్ 3 పరీక్షలు ఉంటాయని, నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో గ్రూప్3 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 ,మొత్తం 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28,353 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. 17వ తేదీ ఉదయం పేపర్ 1 10 గంటలకు ప్రారంభమై 1230కు ముగుస్తుందని, మధ్యాహ్నం పేపర్2 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 5.30 గంటలకు ముగుస్తుందని తెలిపారు.18వ తేదీ ఉదయం మాత్రమే పరీక్షలు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని ఆయన చెప్పారు. గ్రూప్ 3 పరీక్షలు రాసే అభ్యర్థులు ఉదయం 8:30 గంటల కు ముందే పరీక్ష కేంద్రానికి రావాలని, ఇందుకు తగ్గట్టుగా ముందే రవాణా సమయాన్ని, సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, అంతేకాక అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చిన తర్వాత బయోమెట్రిక్ ఇవ్వవలసి ఉంటుందని, దీనికి కూడా సమయం పడుతుందని ,అందువల్ల అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలని ఆయన కోరారు.ప్రభుత్వం తరఫున గ్రూప్ 3



పరీక్షలకు ప్రత్యేకించి ఎక్కువ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గ్రూప్3 పరీక్షల సక్రమ నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు ప్రధాన గేట్లు మూసివేయడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్ తో పాటు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్పోర్టు ,లేదా ఇతర ఫోటో కలిగిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా గుర్తింపు కోసం తీసుకురావాలన్నారు.పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, లాగర్థమ్స్, వాలెట్లు,లూజ్ సీట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్గొండ, మిర్యాలగూడ పరీక్ష కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని, ఆరోజు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తామని వెల్లడించారు .గ్రూప్ 3 పరీక్షల సక్రమ నిర్వహణకు ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాటు చేయాలని, మున్సిపల్ శాఖ తరఫున అభ్యర్థులకు సరైన తాగునీరు ఏర్పాటు చేయాలని, కేంద్రాల పరిధిలో శానిటేషన్ నిర్వహించాలని, ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను నడపాలని, పరీక్ష జరిగే సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే రూట్లను, జోన్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీజీపీఎస్ సి నుండి వచ్చిన రీజినల్ కోఆర్డినేటర్లు, పరిశీలకులు సైతం గ్రూప్3 పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తారని ఆయన వెల్ల డించారు. అదనపు ఎస్పి రాములు నాయక్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షల సందర్భంగా జిల్లాలో 17 ,18 రెండు రోజులు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, ఎవరైనా పరీక్షలు నిర్వహణకు ఇబ్బంది కలిగించిన, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినా గట్టి చర్యలు తీసుకుంటామని, తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ పి .అమరేందర్, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయా లి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 14** గ్రూప్3 పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ ల పాత్ర కీలకమని ఆమె తెలిపారు.గ్రూప్ 3 పరీక్షల పై గురువారం ఉదయాదిత్య భవన్లో చీఫ్ సూపరింటెండెంట్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పరీక్ష ముందు రోజు, పరీక్ష నిర్వహిస్తున్న రెండు రోజులు చేయాల్సిన పనులపై చెక్ లిస్టు రూపొందించుకొని, షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తూ.చా తప్పకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటిండెంట్ లతో అన్నారు. ముఖ్యంగా ఓ.ఎం.ఆర్ సీట్లు, కాన్ఫిడెన్సియల్ మెటీరియల్ నిర్వహణ పై ఇన్విజిలేటర్లకు ముందే తెలియజేయాలని చెప్పారు. పరీక్షకు సంబంధించి అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, తనిఖీ లేకుండా అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలికి పంపించవద్దని అన్నారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటిండెంట్లతో పాటు, అందరు కృషి చేయాల్సి నదిగా ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రు నాయక్ ,గ్రూప్ 3 పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, సహాయ రీజనల్ కోఆర్డినేటర్లు వాసుదేవ్, ప్రసన్నకుమార్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.






# దళారులకు అమ్మి మోసపోవద్దు

**సమస్యలు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**ఎస్పీ శరత్చంద్ర పవార్**



**నల్లగొండ నవంబర్ 14 ప్రభాత వార్త** రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ రైతులకు సూచించారు. గురువారం నల్లగొండ మండలంలోని అర్జాల బావి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ సెంటర్) ను సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద వడ్లలోని తేమ శాతం మరియు కొనుగోలు ప్రక్రియను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**పెద్ద అడిశర్లపల్లి (దేవరకొండ) 14నవంబర్ ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి ,కుల గనన సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, గురువారం నాడు మండలంలోని సూర్య తండా గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ కుల గనన సర్వేను ఆయన పరిశీలించారు, సర్వే నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని ఆయన అధికారులకు సూచించారు, సర్వే నమోదు పత్రంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తప్పనిసరిగా పూరించాలని ఆయన తెలిపారు, గ్రామాలకు సర్వే కొరకు వచ్చే ఎన్యూమరేట్ లకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు, అన్ని సామాజిక వర్గా లకు సమ న్యాయం చేసేందుకు ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీవో డానియల్ ,ఎఈఓ శంకర్,మాజీ సర్పంచ్ నారాయణ నాయక్,నేనావత్ గోపాల్ నాయక్, హన్మంతు నాయక్, రెడ్యా ,లచ్చిరాం,కొర్ర రవి నాయక్,దాంజీలాల్,దాస్య, కిషన్ నాయక్, గోపాల్,లాలు, రాజు, మణిపాల్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, అధికారులు శ్రీరామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 14:**

హాలియాలోని బ్రైట్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు గా, ఉన్నత అధికారులు గా, రాజకీయ అధికారులు గా పాల్గొని తమ విధులని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ను వివిధ హోదాలలో పని చేసిన వారిని పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి,అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

మోత్కూర్ నవంబర్ 14 ప్రభాతవార్త.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మోత్కూర్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రసంగించారు. పాటలు నృత్యాలు అతిథులను ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాలకు ఎక్కువ రోజులు హాజరైన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలకు బంగారు పతకాలను బహుకరించారు. ముఖ్య అతిథి అందజేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ ఉపాధ్యాయులు టి అంజయ్య ఈ రాంప్రసాద్ ధర్మారపు వెంకటయ్య జె.ప్రవీణ్ కే శ్రీనివాస్ రామకృష్ణ సుధీర్ లలితకుమారి వెంకటాచారి రవీందర్ రెడ్డి రవికుమార్ స్వప్న టి ఉప్పలయ్య మరి జయశ్రీ శశి కుమార్ వెంకటేశ్వర్లు అశోక్ వెంకటరమణ ఏ శంకర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బాలల దినోత్సవం.

మోత్కూర్ నవంబర్ 14 ప్రభాతవార్త

మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో మరియు దత్తప్పగూడెం పాటి మట్ల గ్రామాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం బాలల దినోత్సవం జరుపుకున్నారు దత్తప్ప గూడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలోమాజీ సమితి అధ్యక్షుడు కంచర్ల శంకర్ రెడ్డి గారు, అక్కెనపల్లి రఘురాం రావు గారు రిటైర్డ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ, కంచర్ల అంజిరెడ్డి గారు వాత్సల్య ఫౌండేషన్ నల్లగొండ గారు, మాజీ సర్పంచులు కంచర్ల యాదగిరిరెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డిగారు, కంచర్ల గుర్నాథ్ రెడ్డి గారు, మసూద్ రెడ్డి గారు ప్రధానోపాధ్యాయులు సూరం శ్రీనివాస్ రెడ్డి గారు,ఉపాధ్యాయ బృందంమరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాలడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలోవిద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది. విద్యలో, ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రుల చేత బహుమతులు ప్రధానం చేయడం జరిగినది... ఈ కార్యక్రమంలో ఏఐపిసి చైర్మన్ పబ్బు అరుణ గారు ప్రధానోపాధ్యాయులు శ్రీ కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, విజయ, ప్రశాంతి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఎయిమ్స్ ను సందర్శించిన విద్యార్థులు

బీబీనగర్ నవంబర్ 14 ప్రభాత వార్త:

బాల దినోత్సవం సందర్భంగా ఎయిమ్స్ ఆసుపత్రిని స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఎయిమ్స్ లోని సైన్స్ కు సంబంధించిన విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఎయిమ్స్ సిబ్బంది విద్యార్థులకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా తో పాటు హెచ్ ఓ డి డాక్టర్ ఎదుకుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఇందిరా ప్రేమ జ్యోతి, ఉపాధ్యాయులు వి రమేష్, పద్మ, విమలాదేవి, సునీత, దేవేందర్ రాజ, ప్రకాష్, కలీం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.





## చెరువు మధ్యలోకి వెళ్లిన పడవ.. తప్పిన ప్రమాదం

బీబీనగర్ నవంబర్ 14 ప్రభాతవార్త:

చెరువు ఒడ్డున కట్టి ఉంచిన పడవను ఓ కుటుంబానికి చెందిన 12 మంది ఎక్కి కూర్చోగా పడవకు కట్టిన తాడు తెగి చెరువు మధ్యలోకి వెళ్ళిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం హైదరాబాద్ లో ఒకే కుటుంబానికి చెందిన 12 మంది ఈ నెల 9 వ తేదీన బీబీనగర్ లో ఉన్న తన అమ్మగారి ఇంటికి వచ్చారు. 10 వ తేదీ ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులందరూ కలసి బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్దకు చూడడానికి వెళ్ళారు, అక్కడ చెరువు వద్దున ఓ చెట్టుకు కట్టి ఉంచిన పడవను గుర్తించి ఆ పడవను ఎక్కారు. ఆ పడవలో ఆడుకుంటుండగా కొద్దిసేపటికి చెట్టుకు కట్టిన తాడు తెగిపోయి, గాలి తీవ్రతకు ఆ పడవ చెరువు మధ్యలోకి వెళ్ళింది. వెంటనే ఆ పడవలో ఉన్న వారందరూ భయాందోలనకు గురై కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకుని ఆ పడవను వడ్డుకు చేర్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పడవలో ఎక్కిన వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.



## ప్రతి నెల 14న జరిగే హెల్త్ మేళ ను సద్వినియోగం చేసుకోవాలి

### డిప్యూటీ డిఎంహెచ్వో శిల్పిని

బీబీనగర్ నవంబర్ 14 ప్రభాతవార్త

ప్రతినెల 14న జరిగే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యం మందిర్ క్యాంప్ లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శిల్పిని తెలిపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జరిగిన హెల్త్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు




## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు:

బీబీనగర్ నవంబర్ 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాల లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నిరుప జ్యోతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి నిరూప మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాలల పైన ఉందని, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీలత, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇడి కూడ రమాదేవి, ఎన్ అన్నపూర్ణ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## సహకార బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలి

అడ్డగూడూరు, నవంబర్ 14 ప్రభాత వార్త:

సహకార బ్యాంకు అభివృద్ధికి రైతులు తోడ్పాటు అందించాలని సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి కోరారు. 71వ జాతీయ సహకార బ్యాంకు వారోత్సవాల సందర్భంగా గురువారం ఆ కార్యాలయం ఆవరణంలో సొసైటీ జెండాను ఎగురవేశారు. అనంతరం కోటమార్తి గ్రామంలో సన్నవడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని రూ.500 బోనస్ పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, సొసైటీ డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, వెల్లంల వీరస్వామి, వేముల భిక్షం, సాంగు సురేందర్ రెడ్డి, మానుపాటి భిక్షం సీఈఓ వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బంది శౌర్యమ్మ, రవి, నరేష్ పాల్గొన్నారు



## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త :

బాలల దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి రూరల్ సిఐ ఎన్. చంద్రబాబు నాయుడు, రూరల్ ఎస్‌హెచ్ఓ వి. సంతోష్ కుమార్ గురువారం పగిడిపల్లి గ్రామంలోని గురుకుల పాటశాలని సందర్శించి, విద్యార్డులతో మమేకమై, వారికి బాలల దినోత్సవం ప్రాముఖ్యతని వివరించి, ప్రస్తుతం సమాజం లో జరుగుతున్న నేరాల గురించి వివరించి, విద్యార్డులు డ్రగ్స్ కి బానిసలై జీవితాలని ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో సైబర్ క్రైమ్ ప్రివెంటివ్ మెజర్స్ తెలియజేసి, ఎవరు డ్రగ్స్ కి బానిసలు కావొద్దని, కుటుంబం యొక్క ప్రాముఖ్యతని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దళితుల మధ్య వర్గీకరణ కుట్రలను తిప్పికొట్టాలి

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలను అనుభవించడంలో ఇప్పటి వరకు ఐక్యంగా ఉన్న దళితులమధ్య వర్గీకరణ చిచ్చు రగిలించే వారి కుట్రను తిప్పికొట్టాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. సమితి అధ్వర్యంలో ఈనెల 23న జరగనున్న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన విజయవంత సన్నాక సమావేశంలో భాగంగా కరపత్రాన్ని, గోడపత్రికనుఆవిష్కరించారు. అనంతరం సమితి ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, మాల ఉద్యోగుల జిల్లా చైర్మన్ మాడ్గుల శ్రీనివాస్‌లుమాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్లను దళితులందరూ విద్యా, ఉద్యోగ ఉపాధి రంగాల్లోఅనుభవించిన



దళితులను వర్గీకరణ పేరుతో వేరు చేయడం సమచితం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల పున్నమ్మ, సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరి, రాష్ట్ర కమిటి సభ్యులు బొప్పని నగేష్, రాష్ట్ర సామాజికమాధ్యమం కన్వీనర్ నాగటి జోసెఫ్, ధనమ్మ, ఏడుకొండలు, మట్టయ్య, వెంకన్న, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*

స్వాతంత్ర సమరయోధులు, భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ(చాచా) స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని పట్టణ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్, వనిత డైమండ్‌క్లబ్ అధ్యక్షురాలు లయన్ ఉప్పల సేవితశ్రీనివాస్‌లు అన్నారు. గురువారం స్థానిక గాంధీపార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో భాగంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకువలు విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు లయన్స్ క్లబ్ వనిత డైమండ్ అధ్వర్యంలో బహుమతులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులుజాతీయ నాయకులు, స్వాతంత్ర సమరయోధుల వేషాధారణలతో ఆకర్షణీయమైన




దుస్తులు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, సుజాత, మంగతాయారు, విజయ, మాధవి, స్వచ్ఛ, లయన్‌క్లబ్ సభ్యులు కోల సైదులుముదిరాజ్, కర్రరామ్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే..రేపటి పౌరులు

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*

బాలల దినోత్సవం వేడుకలను గురువారం మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. జాతీయ నాయకులు అధికారులు ఉద్యోగులుగా వివిధ హోదాలలోవిద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండలంలోనిఐప్పిడీరప్పగూడెం ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి శిరీష మాట్లాడుతూ తాము ప్రదర్శించిన హోదాలో ఉండే బాధ్యతలను విద్యార్థులు గుర్తించి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటిపౌరులని, దేశ భవిష్యత్ మార్గదర్శకాలన్నారు. నెహ్రూకి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసంఅనేక సంస్కరణలు అమలు చేశారన్నారు. అయన కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం



త్యాగం చేశారని, వారిని ఆదర్శంగా తీసుకొనిపిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలుగా స్వాతిక్, విద్యాశాఖ మంత్రిగా సంతోష్, కలెక్టర్‌గా శ్రీరాం, డిఇఓగాసంతోష్, ఎంఇఓగా పృధ్వీలు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి,పి.జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, డి.జలరాం, చంద్రకళ, సీతారాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్..

### ధాన్యానికి తక్కువ ధర..అడిగిన రైతులకు బెదిరింపులు

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోళ్లలో ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసిన విషయమైఅడిగిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్న ఆర్ఎస్‌వి మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కుఫిర్యాదు చేసినట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులుమాదిగ తెలిపారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడమండలం యాద్గార్‌పల్లి శివారులో గల ఆర్ఎస్‌వి రైస్‌మిల్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ధాన్యం కొనుగోళ్లలో కుంటి




సాకులు చూపుతూ రైతులను మోసగిస్తూ ధాన్యం కొనుగోలు చేస్తుందని, దీనిపై అడిగిన వారిని తమ బ్యాక్‌గ్రౌండ్ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న మిల్లు లైసెన్స్‌రద్దు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా బాలల దినోత్సవం.

*తిప్పర్తి.ప్రభాతవార్త:*

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవాన్ని గురువారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల ఆకర్షణీయ మైన జాతీయ నాయకుల వేషాలతో కార్యక్రమంలో పాల్గొని పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు వ్యాసరచన, వక్త త్వ,క్విజ్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. అదేవిధంగా మండలంలోని రూప్లా తండా ప్రాథమిక పాఠశాలలో ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుముల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నోట్ పుస్తకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవింద నాయక్, లచ్చు నాయక్, ప్రధానోపాధ్యాయులు రమణ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో..... పండిట్ చాచా నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చాచా నెహ్రూ వేషధారణతో పాటు, స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకుల వేషాలతో ప్రత్యేకంగా అలంకరించిన దుస్తుల్లో పలువురిని ఆకట్టుకున్నారు.



## మిర్యాలగూడ వార్త

### మిర్యాలగూడ పట్టణాభివృద్ధిలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృషి

**-కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సమగ్ర అభివృద్దికి ప్రత్యేక కార్యచరణతో పనిచేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కృషి అభినందనీయమని 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక వార్డులో నెలకొన్న కృష్ణా జలాల సక్రమ సరఫరా, అండర్ డ్రైనేజీ తదితర సమస్యలపరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అయన వార్డు అభివృద్ధి కొరకు ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకనిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్న పనులను గురువారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే సహకారంతో అన్ని మౌలిక వసతులతో పాటు, నేను-నా మిర్యాలగూడ స్ఫూర్తితోవార్డు ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమాలు చేపట్టి అసంపూర్తిగా ఉన్న తాగునీటి,డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులను సత్వరమే పూర్తి చేసేలా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి,డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరు బాలు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ యాదగిరి, నగేష్, బెజ్జం నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## యూజిడి పనులు పరిశీలించిన అధికారులు

*మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త*




మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు పరిధిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదేశానుసారం జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్ఈ వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. అదే విధంగా అమృత్‌స్కీమ్ కింద వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం కొరకు ఇందిరమ్మకాలనీ లేఅవుట్-4లో స్థల పరిశీలన చేశారు. నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మంత్రాల రుణాల్‌రెడ్డి, లావూరి రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం

*పెద్దవూర, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర ఆధ్వర్యంలో గురువారం చిన్నగూడెం గ్రామంలో మండల కేంద్రంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా డా.ఎం.వెంకటయ్య, ఏడీఆర్, ఆర్ఏఆర్ఎస్, పాలెం, వీరన్న, ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీనివాసరావు, పీసీ, కేవికే కంపసాగర్ డా. ఓంప్రకాశ్ శాస్త్రవేత్త ఆర్ఏఆర్ఎస్, వరంగల్ డా.అశ్విని శాస్త్రవేత్త పాల్గొని రైతులకు అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు ఏ విధంగా చీడపీడలను నియంత్రించుకోవచ్చు అనే విషయంపై ప్రత్యేకంగా గులాబీరంగు కాయ తొలుచు పురుగు, వేరు కుళ్ల తెగులుపై శాస్త్రవేత్తలు రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే సిబ్బంది ఆయన డా. కె.చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి, వేదా, కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# డ్రోన్ తో పిచికారీ రైతులకు ఉపకారి

. మోతె...నవంబర్14, ప్రభాతవార్త.

.రైతులు సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. తక్కువ శ్రమ, తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో పని పూర్తిచేసేందుకు ఉన్న అవకాశాలపై వెతుకున్నారు. పంటలపై పురుగుల మందు పిచికారీ రైతులకు సవాల్ గా మారింది. కూలీలు దొరకక, సకాలంలో పురుగుల మందును పంటలపై పిచికారీ చేయలేపోతున్నారు. రైతులు డ్రోన్ స్ప్రేయర్లతో పిచి కారీ, చేయిస్తూ కొంత వెసులుబాటు పొందుతున్నారు...ఐదు నిమిషాల్లో ఎకరం పంటపై పిచికారీ..!..ఏ పంటకైనా ఇద్దరు వ్యక్తులు రోజంతా స్ప్రే చేస్తే మూడు, నాలుగు ఎకరాలకు మించి మందు కొట్టలేరు. అదే డ్రోన్ తో రోజూ వంద ఎకరాల్లో పిచికారీ చేయొచ్చు. డ్రోన్ తో ఐదు నిమిషాల్లో ఎకరం పొలాన్ని ఒకే వ్యక్తి పిచికారీ చేసుకో వచ్చు. గడ్డిమందు, పంటలపై మందుల పిచికారీ కి రైతులు డ్రోన్ల వినియోగంపై ఇప్పుడిప్పుడే దృష్టి పెడుతున్నారు. దీంతో రైతులకు కూలీల ఖర్చు తగ్గి సమయం కూడా ఆదా అవుతుంది. అదీగాక మనిషితో పోలిస్తే డ్రోన్ తో పిచికారీ చేస్తే మొక్క మొత్తం వేళ్ల వరకు తడిసి పురుగు చనిపోయే ఆస్కారం ఉంది. అలాగే డ్రోన్ ఫ్యాన్ గాలి ధాటికి పైరు పై ఉండే పురుగులు సైతం పడిపోయే అవకాశం ఉంది. రైతు పొలంలో అడుగు పెట్టకుండానే గాలిలోనే డ్రోన్ తో మందు పిచికారీ చేసే అవకాశం ఉంది. రసాయన మందు, అవరమున్న మేరకు నీటిని సిద్ధంగా ఉంచితే మిగతా పని డ్రోన్ ఆపరేటర్ చూసుకుంటాడు. మోతె, రాఘవపురం ,నామవరం,



హుస్సేనబాద్, రాంపురం తండ, సిరికొండ , బిక్య తండా తదితర గ్రామాలకు చెందిన రైతులు ఎక్కువ గా పత్తి, కంది, వరి పంటలపై పిచికారి కి మొగ్గు చూపుతున్నారు...కూలీల కొరతను అధిగమించవచ్చు.. పేర్ల సోమయ్య, రైతు గ్రామం ...రాఘవపురంపంటలపై రసాయనాల పిచికారికి కూలీల కొరత ఎక్కువ కావడంతో సకాలంలో క్రిమిసంహారకాలు, రసాయనాలు నీటిలో కరిగే పోషకాలు పంటలకు అందించలేకపోతున్నాం. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ విస్తీర్ణంతో పిచికారీ చేయడంతో తక్కువ కూలీలతో పని చేసుకోవచ్చు...డ్రోన్ ఖర్చు రూ.6లక్షలు.... ఆల్దసు యల్లయ్య, గ్రామం.. మోతె....డ్రోన్ కొనేందుకు 6 లక్షల రూపాయలు ఖర్చు అయింది. .గంటకు 6 ఎకరాలకు పైగా పిచికారీ చేసే అవకాశం ఉంది. ఈ డ్రోన్ 12 లీటర్ల పిచికారి మందు సామర్థ్యం కలిగి ఉంటుంది.ఎకరానికి రైతుకు కేవలం 500 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. రైతులకు సమయం ,పెట్టుబడి, ఖర్చు ఆదా అవుతుంది

# జర్నలిస్టుల సమస్యల పరిస్తా

.తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.

జర్నలిస్టుల సమస్యల పరిస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా జర్నలిస్టులు తెలియజేస్తున్న సమస్యల పరిష్కారం చేస్తూ ప్రభుత్వము నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తానని చెప్పారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లతోపాటు నుండి వచ్చే సంక్షేమ పథకానికి అర్హత కలిగిన వారికి అందిస్తే మని చెప్పారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటా నన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా



జర్నలిస్టులు పత్రికల ద్వారా ప్రచారం చేయాలని కోరారు. జర్నలిజం అనేది కత్తిమీద సాములాంటిది నిజాన్ని నమ్ముకుని పనిచేస్తున్న వారికి తన అండ ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య క్లబ్అధ్యక్షులు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త:

చివ్వెంల మండల మండల పరిధిలోని బీబీ గూడెం, ఐలాపురం లో ఐకెపి, వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు జరగాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కలెక్టర్ కొనుగోలు కేంద్రాలలో రైతుల తెచ్చిన దాన ధాన్యాన్ని ప్రేమ శాతాన్ని కొలిచే యంత్రం ద్వారా స్వయంగా పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరగాలని, కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని , రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు ధాన్యా ఒక్కరు కూడా వివరాలను తాసిల్దార్ సిహెచ్ కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు బిబి గూడెంలో ఏర్పాటుచేసిన దొడ్డు సన్నాల కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని



రైతులు అధైర్యపడవద్దని తెలిపారు. కొనుగోలు చేసిన పెద్దప ఎగుమతులు దిగుమతులు త్వరగా జరిగేలా చూడాలని మిల్లు యజమానులు హమాలీలను ఎక్కువ శాతం ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ కృష్ణయ్య ఆర్ఐ శ్రీనివాస్ ఐకెపి సెంటర్ ఇన్చార్జిలు అధికారులు సిబ్బంది తదిరులు పాల్గొన్నారు

# మాజీమంత్రి ఫొటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త:

మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఫోటో మార్ఫింగ్ చేసి ఎక్సలో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ను కలిసి మార్ఫింగ్ చేసిన ఫొటోతో పాటు అందుకు సంబంధించిన పెన్ డ్రైవ్ ను అందజేశారు. ఉద్యమ నాయకుడు, మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫోటో ను మార్ఫింగ్ చేయడం సరికాదని.. అటువంటి చర్యలకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి



వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, సూర్యాపేట పట్టణ, ఆత్మకూరు(ఎస్) మండల పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, తూడి నర్సింహా రావు, నాయకులు ఉప్పల ఆనంద్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, అమరవాది శ్రవణ్ తదితరులు ఉన్నారు

# ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

మోతె ..నవంబర్ 14 ప్రభాతవార్త.

. మండలం లోని ప్రజలందరూ సమగ్ర సర్వేకు సహకరించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని రాఘవపురం బిక్యా తండా ,లాల్ తండా గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సామాజిక,ఆర్థిక,విద్యా ,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించు చున్నందున మీ ఇంటికి



వచ్చే ఎన్యుమ రేటర్లకు పూర్తి సమాచారం ఇచ్చుటకు గాను ఆధార్ ,రేషన్ కార్డు జిరాక్స్ లు అందుబాటులో వుంచుకొని వారు అడిగే ప్రశ్నలకు సమాధానము ఇచ్చి సహకరించ గలరనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పి సురేష్ ,రేణుక, తదితరులు పాల్గొన్నారు




# రైతులు వడ్ల కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలి .

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మరియు తిరుమలగిరి ఎస్సై సురేష్ వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు పరిశీలించారు వారు రైతుల నుండి సంతన్న వద్ద సమాచారాన్ని తెలుసుకొని సెంటర్ నిర్వాహకులకు సహకరించాలని వారు సూచించారు. ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరలకు పొందాలని రైతులకు తెలిపారు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోడు కేంద్రాలకు ధాన్యం విక్రయించి మద్దతులకు ఉండాలని వారు తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు

# రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

! సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,పి.స్వాతి, శీర్షిక లతో కూడిన బృందం పర్యటన సూర్యపేట పట్టణంలో ఎల్ ఎస్ బేకరీ మరియు కావేరి గ్రాండ్ హోటల్, తనుస్ లోగిలి హోటల్, డాల్ఫిన్ బేకరీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ హోటల్స్ నందు వంట గదులు అపరిశుభ్రంగా ఉండడం రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, మరియు సుమారు 52 వేల రూపాయల విలువ కలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు, చేపల ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ పలు రకముల చేపలు తందూరి చికెన్ కుళ్లిపోయిన గుడ్లు మరియు నిల్వ ఉంచిన గోధుమపిండి గుర్తించడంతో హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్కోఫర్స్ టీం అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలవకూడదని మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే బేకరీలలోని వంట గదిలో అపరిశుభ్రంగా ఉండడం వాడిన నూనెను మళ్ళీ మరగబెట్టి వాడడం మరియు 5 వేల రూపాయల విలువగల ఎక్స్పైర్ కలర్ స్ప్రేలు మరియు లేబుల్ డిక్లరేషన్ లేనటువంటి కేక్ మరియు బ్రెడ్ ప్యాకెట్లను అక్కడికక్కడే ధ్వంసం చేసి బేకరీ యజమానులకు ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్ ఉల్లంఘించినందుకుగాను నోటీసులు జారీ చేయడం జరిగింది అలాగే పలు అనుమానాస్పద శాంపుల్స్ ని సేకరించడం జరిగింది. నూనెను మరిగించి పదేపదే మరిగించి అదే నూనెతో ఆహార పదార్థాలు తయారు చేసి వినియోగదారులకు విక్రయించడం క్యాన్సర్ లాంటి పలు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది కాబట్టి, వారికి వెంటనే ఇంప్రూవ్మెంట్ నోటీసులు ఇచ్చి, బాగా మరిగించిన నూనెను కాలువలో పారబోయించడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది అన్ని. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 14

మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రఘురాం రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూజీ చేసిన కృషి మరవలేనిదని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో



మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి బూత్‌లో వంద సభ్యత్వాలు నమోదు చేయాలి

## -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వ కార్యచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూతులో కనీసం వందమంది సభ్యత్వం చేయాలని చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మూర్చ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బిలింద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బందారు సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షుడు అంబోజు అంజయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేడిసాగర్, మండల ఉపాధ్యక్షుడు



సాయి రెడ్డి చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు లోడ్ వెంకటయ్య, బూత్ అధ్యక్షుడు పొడుగు వెంకటేశం,పి. విజయ్ ముప్పిడి ప్రవీణ్,బీజేవైఎం నాయకులు సూర్య, బందారు సాయి, బిజెపి నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం 1లో బాలల దినోత్సవ వేడుకలు....

రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడీ కేంద్రం 1 లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్ రాపాక భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల్ని చాచా నెహ్రూ వేషధారణలతో తయారుచేసి బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లులు పాల్గొన్నారు

## భక్తి,శ్రద్ధలతో వైకుంఠ చతుర్దశి పూజలు.

రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



కార్తీక మాసంలో అతి ముఖ్యమైన విశేషమైన రోజు వైకుంఠ చతుర్దశి సందర్భంగా గురువారం రాజాపేట లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఉసిరితో తలంటు స్నానాలు చేసి చుక్క దీపాలు ముట్టించి, కార్యక్రమ విశిష్టతను పఠనం చేశారు. అనంతరం సకల దేవతా నిలయమైన రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉన్న అశ్వత్థ వృక్షం, మారేడు, తులసి, ఉసిరి, జమ్మి వృక్షాలకు పూజలు చేసి, దీపాలు వెలిగించారు. మంగళ హారతులతో భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు చేసి ఆశీర్వదించి ఉసిరి దీపాలు అందుకున్నారు.

## రాజాపేట లో టార్గెట్ కు మించి బిజెపి సభ్యత్వాల నమోదు

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త

ప్రపంచ స్థాయిలో ఏ పార్టీకి లేనివిధంగా 11 కోట్ల సభ్యత్వాలు ఉన్న బిజెపి పార్టీ రాజాపేట మండలంలో కూడా టార్గెట్ మించి జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి బొట్టు కృష్ణమూర్తి తెలిపారు. గురువారం రాజాపేట లోని గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి సభ్యత్వాల నమోదు ప్రజల నుండి ఉత్సాహంగా జరిగిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి తన సత్తా చాటనుందని జోస్యం చెప్పారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, సభ్యత్వ ప్రముఖ దాచేపల్లి శ్రీనివాసులు, కానుగంటి శ్రీనివాసులు, మెందు భగవాన్ రెడ్డి, ఎర్ర గోకుల వినోద్, శ్రీనివాస్ నాయక్, మేడబోయిన శివరాములు, ఉపేందర్ తదితరులు ఉన్నారు

## ఛత్తీస్ ఘడ్ లో తెలంగాణ గ్రూప్ డ్యాన్స్ లో రాజపేట రాకేష్.

రాజపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రానికి చెందిన రాకేష్ వానరాసి జాతీయస్థాయిలో మాతూర్బి డ్యాన్స్ బృందంలో సభ్యునిగా ఛత్తీస్ ఘడ్ లో తెలంగాణ తరఫున జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో రాజపేట ప్రత్యేక గుర్తింపుగా పొందింది. టిఆర్ఎస్ ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్ రాకేష్ ను అభినందించారు

## రాజాపేట లో నెహ్రూ జయంతి వేడుకలు

రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలో రాజపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి కేదారి, పొట్టభతిని వెంకటేష్, రేగు సిద్ధులు రంగాల శ్రీనివాస్ సట్టు, సిద్ధులు, పొట్ట బత్తిని భద్రయ్య, గణేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన జిల్లా అధికారి

రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు రాజపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు చేసి హడలెత్తించారు. దీంతో వర్తక వ్యాపారులు ఒక్కసారిగా అ వాక్కై అలర్ట్ అయ్యారు. మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీస్, పారబైల్డ్ రైస్ మిల్లు, బంగారం దుకాణాలు, పిఎసిఎస్ కార్యాలయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆటో ట్రాలీ వెంట వేయింగ్ మిషన్ లేకపోవడంతో కేసు నమోదు చేసి ఇతర ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని కోరారు. తూనికలు కొలతలు ప్రభుత్వ ఆమోదం పొందిన వాటిని మాత్రమే ఉపయోగించాలని ఆయన అన్నారు. తూనికలు కొలతల చట్టం నిబంధనలను అతిక్రమించిన వారికి చట్టపరమైన చర్యలు ఉంటాయని త్వరలో మరోసారి ఆకస్మికంగా సందర్శించనున్నట్లు జిల్లా తూనికలు కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు

## యాదగిరి గుట్ట వార్త

## జోనల్ క్రీడల ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

రాజాపేట నవంబర్ 14 ప్రభాతవార్త,



రాజాపేట గురుకుల విద్యాలయంలో ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభమైన పదవ జోనల్ స్థాయి క్రీడల పోటీలు బాలల దినోత్సవమైన గురువారం ముగిసాయి. స్నేహపూర్వక వాతావరణం లో ఉత్తేజనిస్తూ ఉత్సాహంగా పోటా పోటీగా క్రీడలు జరిగాయి. ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు గురువులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి అనుకున్నది సాధించాలన్నారు. నాలుగు రోజులపాటు విజయవంతంగా క్రీడలు నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, జోనల్ ఆఫీసర్ విద్యా రాణి,డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పిడి వెంకటేశ్వర్లు,సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు,జెవిపి శోభ రాణి,పి. ఈ. టి.శృతి తదితరులు పర్యవేక్షించారు. జోనల్ స్థాయి క్రీడలు ముగిసినట్లు కలెక్టర్ ప్రకటించారు.

## జానిమియా కవితలు విద్యార్థులను చైతన్యం కలిగిస్తున్నాయి

... ఆలేరు నవంబర్ 14 ప్రభాతవార్త



జానిమియా కవితలు విద్యార్థులను చైతన్యం కలిగించే విధంగా ఉండడమే గాక,పరిజ్ఞానం అందించే విధంగా ఉన్నాయని, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల అన్నారు. గురువారం స్థానిక ఆ పాఠశాలలో జానిమియా రచించిన బాల గేయాలు పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. అన్ని విషయాలను కళ్ళకు కట్టినట్లు తమ రచనల ద్వారా చూపించారన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పూల నాగయ్య, దూడల వెంకటేష్,నాగేంద్ర స్వామి,సైదులు,శ్రీధర్,హేమలత,సుధారాణి,మేఘరాజు,మల్లేష్ లతో పాటు,విద్యార్థులు, ఎన్ సీసీ విద్యార్థులు ఉన్నారు

## సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి..

. ఆలేరు నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించ చాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు కోరారు. గురువారం ఆలేరు మున్సిపాలిటీ 6 వ వార్డు బహదూర్ పేట లో కొనసాగుతున్న కుల గణన సర్వేను వారు పరిశీలించరు లో పల్లె రాజాలు, పర్శి నరేష్, లక్ష్మణ్ రాములు తదితరులు పాల్గొన్నారు



## ఓజేటి శిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

*నేరేడుచర్లనవంబర్14(ప్రభాతవార్త).*



ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సులలో భాగంగా చేపడుతున్న ఆన్ జాబ్ ట్రైనింగ్ శిక్షణ తరగతుల వలన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సమకూరుతుందని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి భాను నాయక్ అన్నారు,ఓజేటి కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మండల పరిషత్ కార్యాలయం, గ్రోమోర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ట్రాన్స్ ఫార్మర్ రివైండింగ్ వర్క్స్ లలో శిక్షణ నిమిత్తం వెళ్ల ఆయన పరిశీలించి ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఓజేటి తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి సరిపోవచ్చున్నారు. మండల పరిషత్ కార్యాలయం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, ఇంజనీరు శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు కే శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న,. ఎం.ప్రసాదు జి వీరు నాయక్ ,కే అపర్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం జిల్లా 3వ మహా సభను జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14,*



సిపిఎం పార్టీ 3 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన మండల కమిటీ సమావేశం అనంతరం జిల్లా మహాసభల కడపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న జరుగు బహిరంగ సభ తోపాటు నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే మహాసభ,ప్రతినిధుల మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభల్లో రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ కార్యక్రమాలు, ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు. సూర్యాపేటలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తంగెళ్ల. వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ,మాడూరి .నరసింహ చారి, షేక్. ఖాసిం, చందాల బిక్షం,సిద్దెల. వెంకటయ్య వెల్లం శెట్టి. వీరస్వామి, నెట్టెం .వెంకటేశ్వర్లు చింతకుంట్ల. సైదయ్య బండి. గోపి తంగళ్ళ .గోపరాజు పాశం. వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ధాన్యం టోకెన్ల పంపిణీ ప్రారంభం

### పరిశీలించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

*నేరేడుచర్లనవంబర్14(ప్రభాతవార్త)..*



మిర్యాలగూడలోని రైస్ మిల్లుల్లో ధాన్యంవిక్రయించేందుకు రైతులకు టోకెన్ల పంపిణీ గురువారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద అధికారులు ప్రారంభించారు, మిర్యాలగూడలోని మిల్లులో ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, దాన్ని కొనుగోలు చేయకుండా రైతులతో పలు కిరికిరిల కు గురి చేస్తున్నారని ఇటీవల రైతులు ధర్నాచేయడంతోనల్లగొండ,సూర్యపేట, జిల్లా అధికారులు రైతులు పండించిన ధాన్యాన్ని టోకెన్ల ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్న చర్యలో భాగంగా నేడు హుజూర్నగర్ పరిసర ప్రాంతాల మండలాల నుండి మిర్యాలగూడ మిల్లులకువచ్చే రైతులకు టోకెన్లను పంపిణీ చేశారు, 14 ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, 15 న ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మిర్యాలగూడ రైస్ మిల్లులలో అమ్ముకునే రైతు లకు చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద టోకెన్ లు జారీ చేశారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జావేద్ మాట్లాడుతూ ఎవరైతే రైతులు పూర్తిగా గింజ ఏర్పడిన తర్వాత, తాలు ఇతర చెత్త లేకుండా నీటుగా కోసుకొని ట్రాక్టర్లలో బోరియాలలో వేసుకొని వచ్చే రైతులకు మాత్రమే టోకెన్లు ఇస్తున్నామన్నారు రైతులు గమనించి సహకరించాలన్నారు, టోకెన్ల పంపిణీని హుజూర్నగర్ సిఐ చరమందరాజు పరిశీలించారు, నేరేడుచర్ల తాహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్ రణపంగా నాగయ్య, చెరువు సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, చింతమల్ల సైదులు పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా బాలల దినోత్సవం

*వివిధ వేషధారణలతో అలరించిన విద్యార్థులు*




హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 14, హుజూర్ నగర్ పట్టణం లోని ఎం డి ఆర్ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా, బ్లాక్ క్యాట్ కమాండోస్ గా వేషధారణలతో పాఠశాలలో వివిధ రకాల దుస్తులతో అలరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎం డి ఆర్ విద్యాసంస్థ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి లు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా తాము పోషించిన పాత్రలు నిజ జీవితంలో చదువులో రాణించి నిజం చేయాలన్నారు. మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్థికసాయం చేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్14, ప్రభాతవార్త:*

మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బడిశా వీరయ్య మోనిక దంపతుల చిన్న కూతురు శాన్వి (22 నెలలు) నిమోనియా వ్యాధి తో గత పదిరోజులుగా హైదరాబాద్ లో రెయిన్బో హాస్పిటల్ చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రాము, ప్రశాంత్ లు గురువారం ఆసుపత్రికి వెళ్ళి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పాప చికిత్స కు దాదాపు రూ 40 లక్షల వరకు ఖర్చు అవుతుందని తల్లిదండ్రుల కు ఆర్థిక స్థోమత లేదని దాతలు స్పందించి ఆర్థికసహాయం చేసి చిన్నారి ప్రాణాలు కాపాడాలని కోరారు. సహాయం చేయదలిచిన వారు బాడిశా వీరయ్య 9553389934 నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే చేసి ఆర్థిక అందించాలని సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.







## సహకార జెండాను ఆవిష్కరిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14 :*



భారతదేశంలో రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యమని వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. గురువారం హుజూర్నగర్ పట్టణంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం లో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రానికి పూర్వమే 1904 సంవత్సరంలో సహకార ఉద్యమం ప్రారంభమైందన్నారు. రాష్ట్రంలో 12 వేలకు పైగా సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘ సభ్యులతో కలిసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్ రెడ్డి, దేవరం మల్లీశ్వరి, దుగ్గి బ్రహ్మం, కటారి శ్రీను, కందుల పద్మ , రాయల వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేందర్ రెడ్డి, సంఘం ఉద్యోగ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సర్వారం సింగిల్ విండో పాలకవర్గం రద్దు

*గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :*

మండలంలోని సర్వారం సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దుచేస్తూ జిల్లా సహకార సంఘం అధికారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సంఘంలో 7 గురు మెజారిటీ సభ్యులు రాజీనామాలు చేయడంతో ఈనెల 6 న జరగవలసిన సమావేశాన్ని అధికారులు నిలిపివేశారు. అనంతరం సభ్యుల రాజీనామాలను ఆమోదించి పాలకవర్గాన్ని రద్దు చేసినట్లు జిల్లా అధికారులు పేర్కొన్నారు. సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యకలాపాలను నిర్వహించడానికి టిసిఎస్ చట్టం 1964 రూల్ 23 ఏ ఏ ఏ (5) ప్రకారం ఆరు నెలల పాటు పర్సన్ ఇన్చార్జి కమిటీని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సహకార సంఘం పాలకవర్గం రద్దు కావడంతో పర్సన్ ఇన్చార్జి కమిటీ లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి కమల, నేరేడుచర్ల సహకార బ్యాంకు మేనేజర్ సతీష్ లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు

## రైతులకు అవగాహన కల్పించిన విద్యార్థులు

*గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :*



గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రావెప్ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు గురువారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో రైతు సోదరులను కలిసి అక్కడున్న వరిసాగు పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన నాగేంద్రబాబు రైతు పొల్లంలో కొనసాగుతున్న వరి కోతలో పాల్గొని వివిధ పద్ధతులపై అవగాహన పొందారు. కొత్తగా అమలైన వరి కోత పద్ధతులను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చన, హర్షిణి, అనూష, రమ్యశ్రీ. ,జవాలి, .జస్మిత,వై.జ్యోష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

.నూతనకల్.. నవంబర్ 14 ప్రభాతవార్త.



.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ,నెహ్రూ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చిన్నారులచే వివిధ రకాల పాత్రలను దేశాన్ని పాలించే నాయకులుగా,కాపాడే సైనికులుగా,రక్షణ కల్పించే రక్షకబటులుగా, ప్రజలకు వైద్యాన్ని అందించే డాక్టర్లుగా, న్యాయాన్ని రక్షించే లాయర్లుగా పరిపాలనను పటిష్టపరిచే కలెక్టర్లుగా వేషధారణలు వేసి అలరించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్ గౌడ్ బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు.నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థిని విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కొరకై లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మతిన్, యశ్వంత్, సౌమ్య, రాజేశ్వరి,మోనిక,సునీత, ప్రియాంక, యాస్మిన్,పావని, ప్రియాంక,హేమలత,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నూతనకల్.. నవంబర్ 14 ప్రభాతవార్త.



.అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని మండల కేంద్రానికి చెందిన నాగార్జున విద్యాసంస్థల అధినేత, కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.మండల కాలం దీక్ష చేస్తున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి స్వాములచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు చూడి మధుసూదన్ రెడ్డి, తీగల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి నాగం సుధాకర్ రెడ్డి కాముని సత్యనారాయణ కొలుగంగారెడ్డి కళ్లెం శంభా రెడ్డి, ,బొడ్డుపల్లి అంజయ్య,కాముని కిరణ్, లింగాల రామచంద్రయ్య లింగాల వెంకన్న,గుణగంటి మల్లయ్య, నాగం సుధాకర్ రెడ్డి,కన్నె స్వాములు మారగాని రమేష్ గౌడ్,బొడ్డుపల్లి ఉదయ్ తదితర స్వాములు పాల్గొన్నారు

# రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం

... తుంగతుర్తి నవంబర్ 14 ప్రభాతవార్త




రైతు శ్రేయస్సు సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.గురువారం అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ జెండాను ఎగరవేసి మాట్లాడారు.ఈ మేరకు సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు అందించడమే కాక రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందన్నారు. సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి తెలిపారు. సొసైటీ బలోపేతం కోసం రైతులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ షేక్ బడే సాబ్,సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రవీందర్ రెడ్డి రామనరసమ్మ పూలమ్మ రామచంద్రు యాదగిరి సిబ్బంది ఉమేష్ మహేష్ యాదగిరి రైతులు తదితరులు

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్లో గురువారం నాడు బాలల దినోత్సవ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవంశ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయిని వృత్తి ఎంతో పవిత్రమైందని వారన్నారు కలెక్టర్ అయిన ఉపాధ్యాయునికి శిష్యుడని ఈ ఇలాంటి ఉపాధ్యాయుడిలాగా ఒకరోజు చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వివిధ హోదాలో మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్గా,డీఈవోగా,ఎంఈఓ గా,ప్రిన్సిపల్ గా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాల్గొనడం జరిగింది. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారరు. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆకస్మిక తనిఖీ

సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గురువారం శ్రీ నివాస్ వార్డు లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ కుటుంబ సర్వేలో భాగంగా ఇంటి వద్దకు వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు సరి అయిన సమాచారం ఇచ్చి సర్వే విజయవంతానికి దోహదపడగలరని తెలిపారు. పట్టణంలో సర్వే జరుగుతున్న తీరును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. డోర్ లాక్ ఉన్నవారు కూడా ఇప్పుడు సర్వే లో నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరుకుటుంబ సభ్యుల యొక్క ఆధార్, రేషన్ కార్డు ,పట్టాదార్ పాస్ పాస్ పుస్తకాలను ఎన్యుమరేటర్లకు చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, నవీన్, పూర్ణ చంద్ర రెడ్డి వసుంధర, సైదులు, ఎం. డీ.గౌస్ ఉద్దీన్, ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ ,ఇ.మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు బహుమతులు పంపిణీ.

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.



స్వాతంత్ర్య భారత ప్రధమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ తిరుమలగిరి మాజీ అధ్యక్షులు జలగం రాంచందర్ గౌడ్ కుమార్తె పంజాల మోనిక పుట్టినరోజు సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.సి.కాలనీ తిరుమలగిరి విద్యార్థినీ విద్యార్థులకు రాంచందర్ గౌడ్ వ్యాసరచన, వస్త్రాలంకరణ మరియు చదువులో ఉత్తమ ప్రతిభ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడంతోపాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులందరికీ ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సల్ల వెంకటేశ్వర్లు రాంచందర్ గౌడ్ మరియు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు నెహ్రూ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఉత్తమ క్రమశిక్షణ కల్గిన భావి పౌరులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యస్. సోమేశ్, కార్యదర్శి డి. గణేష్, ట్రెజరర్ డి.రమేష్, మాజీ అధ్యక్షులు యమ్. పద్మారెడ్డి మరియు సభ్యులు ఐతం శ్రీనివాస్, బి. సుందర్, గిరిగౌడ్, ఉపాధ్యాయులు గంగమ్మ అంగన్వాడీ టీచర్ శోభారాణి,పర్వీన్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

తుర్కపల్లి ,నవంబర్ 14 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో గురువారం జాతీయ బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు లెమన్ స్పూన్, రన్నింగ్ కాంపిటీషన్ ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు క్విజ్, డ్రెస్ కాంపిటీషన్ 3 , 4 ,5 తరగతి విద్యార్థులకు ఎస్ ఏ కాపీ రైటింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ బి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ భారత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలందరూ మంచి క్రమశిక్షణ తోటి సత్ ప్రవర్తన తోటి ఉన్నత స్థానాలను ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, జకియా, లావణ్య, శిరీష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# నిరసన తెలియజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.



వికారాబాద్ జిల్లా కొడంగల్ లో కలెక్టర్ మరియు తహసీల్దార్ మరియు ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ తిరుమ లగిరి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితోపాటు తాసిల్దార్ నిరసన వ్యక్తం చేశారు. తాసిల్దార్ హరి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా మెజిస్ట్రేట్ అయినా కలెక్టర్ మరియు తాసిల్దారులపై దాడి చేయడం హేమమైన చర్యని అలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేస్ నమోదు చేసి శిక్షపడేలా చేయాలన్నారు రాష్ట్రంలో వెన్నుముకైనా రెవెన్యూ సిబ్బందిపై ఇలాంటి దాడి చేయడం వారికి సమంజసం కాదని అలాంటి వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ ఆర్ ఐ సుజిత్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ లో వ్యాసరచన బాలల దినోత్సవం

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య్ర కమంలో ప్రధాన ఉపాధ్యాయులు దామర శ్రీనివాస్ మాట్లాడుతూ సోషలిస్ట్ భావాల కలిగిన నెహ్రూ ఉన్నత విద్యాలయాలు పంచవర్ష ప్రణాళికలు బహుళార్థ సాధక ప్రాజెక్టులు ఏర్పాటు చేసి భారత దేశ ప్రగతికి అభ్యున్నతికి బాటలు వేశారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున విద్యార్థులంతా మంచి విద్యాబోతులు నెర్చి భవిష్యత్ భారతదేశానికి పునాదులు కావాలని అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు చేశారు



వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, వెంకన్న ,ఉపేంద్ర , ఎల్లయ్య,జానయ్య ,బోసు బాబు సత్తిరెడ్డి ఇతర ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన తహసిల్దార్.

తిరుమలగిరి 14 ప్రభాతవార్త



మండలంలోని తాటిపాముల ఐకెపి పీ ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ హరి ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తమ ధాన్యాన్ని శుభ్రం చేసుకుని ఆరబెట్టుకొని ఐకెపి,పిఎ సి ఎస్ కేంద్రాలలో విక్రయించుకోవాలని చెప్పారు. సన్న రకం ధాన్యం రైతులు నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలలో విక్రయించుకున్నట్లయితే క్వింటాలకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ. 2320 ల తో పాటు ప్రభుత్వ బోనస్ గా 500 రూపాయలు చెల్లిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట ఏపిఎం మధుసూదన్, సీసీ ఇద్దయ్య, కేంద్ర నిర్వాహకులు ఉన్నారు

# డ్రోన్ ఆధారిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి:

## ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

*బీబీనగర్ నవంబర్ 14 ప్రభాతవార్త:*

డ్రోన్ ఆధారిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఐ సి ఎం ఆర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో డ్రోన్ ఆధారిత వైద్య సరఫరా వ్యవస్థ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం భాగంగా డ్రోన్ సేవలను ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా ప్రారంభించారు. క్షయ వ్యాధి అనుమానితుల కఫం ను సేకరించి వాటిని డ్రోన్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి భువనగిరి ఏరియా ఆసుపత్రి ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వికాస్ భాటియా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎయిమ్స్ సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దానిలో భాగంగానే పేద ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ లో ఇప్పటికే ప్రజలకు పలు వైద్య సేవలు అందిస్తున్నామని రానున్న రోజుల్లో మరింత వేగంగా వైద్య సేవలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు భవనాలు పూర్తి అయిన పిదప అత్యవసర సేవలను కూడా అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ సాయి శోభ, మండల ప్రత్యేక అధికారి సుహాసిని, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి జి.ఆర్ శ్రవణ్ కుమార్, హెచ్ ఈ ఓ ప్రవీణ్ తోపాటు ఎయిమ్స్ డీన్ రాహుల్ నారంగ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్ కాంబ్లే, డాక్టర్ జి.విద్య, డాక్టర్ మీల్యా పాండా, డాక్టర్ కుల్దీప్ నిగం, డాక్టర్ సిమ్మి, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.








# యతిరాజపురంతండాలో సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని యతిరాజపురంతండా, రామాంజనేయతండా, రామాపురం, రేవూరు గ్రామాల్లో గురువారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివ రాలు నమోదు చేసే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలి



ంచారు. ఎన్యుమరేటర్లు శ్రద్ధగా, ఓపికగా తప్పు ్పలు, పొ రపాట్లు లేకుండా కుటంబ సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని కోరారు. ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, శా ్యంకుమార్, కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబాలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రస్ కాంపిటేషన్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బహు మతుల ప్రదానోత ్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో



పసుపులేటి హరిత, శ్రీలత, మల్లేశ ్వరి, విజయ, పరమేశ్వరి, సునిత, ఉష, నవ్యతోపాటు పెద్ద సంఖ్యలో బాలికలు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

*భువనగిరి నవంబర్ 14 ప్రభాతవార్త ..*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా, శిశు, వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన అన్ని శాఖలు సమన్వయం తో పని చేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. పుట్టిన ప్రతి శిశువు సమాజంలో జీవించే హక్కు ఉందని, ఎవరైనా పిల్లలను పోషించ లేని పరిస్థితిలో ఉంటే అట్టి వారిని శిశు సంక్షేమ శాఖకు అప్పగించాలని , బాలలు ఎవరైనా సమస్యలలో ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గల నెంబర్ సమాచారం అందించాలన్నారు.ఎవరైనా బాలలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లైతే అట్టి వారిని గుర్తించి 100 గల ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. .




కార్యక్రమంలో స్త్రీ శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నరసింహ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పి .యాదయ్య, ఏ సిపి రవి కిరణ్ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ శ్రీమతి బండారు జయశ్రీ, మున్సిపల్ చైర్పర్సన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, సభ్యులు రోహిత, ఇస్తారి , శివరాజు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది, బాల బాలికలు, పాఠశాల విద్యార్థులు, ఇతర అధికారులు, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో బాలల దినోత్సవం

*'హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వ్యాపారి జూలకంటి చిన అప్పారావు తన సతీమణి దివంగత భాగ్యలక్ష్మిపేరు మీదుగా వారి కుమారుడు జూలకంటి ఉపేందర్ మమత దంపతులు రూ.7వేల విలువగల 10 ప్లాస్టిక్ కు ర్చీలు, చిన్న పిల్లల ఆట వస్తువులు, మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్వాడి టీచర్ ఆకుల రజిని, ఆకుల రా ము, బాచిమంచి కొండయ్య, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 14వ అంగన్వాడి పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకులైన నెహ్రూ, ఆర్మీ ఆఫీసర్, టీచర్లుగా వేష ధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బీబమ్మ, అనిఫ్‌లు పాల్గొన్నారు.



# ఇండియా మిషన్ పాఠశాల ఆస్తులు అమ్మితే చర్యలు తప్పవు

*భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త :*

భువనగిరి ఇండియా మిషన్ పాఠశాల ఆస్తులను అమ్మితే చర్యలు తప్పవని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా అధ్యక్షులు ఎం ఐజాక్, సెక్రెటరీ అంకరి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ స్కూల్ కాంపౌండ్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 ఫీల్డ్ ల నుండి వచ్చిన ప్రతినిధులు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతూ.. స్థలాన్ని అమ్మేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని లేని పక్షంలో వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇండియా మిషన్ ఆస్తుల పరిరక్షణ కోసం ఎంతోమంది మిషనరీలు కష్టపడి ఈ స్థలాన్ని దేవుని సేవ కోసం,వైద్య విద్యాభివృద్ధి కోసం కేటాయించిన స్థలమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా డైరెక్టర్ లు, కలువలు డిక్, ప్రతినిధులు ధనుంజయ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇండియా మిషన్ స్కూల్ కరస్పాండెంట్ జూడ, ఎఫ్ ఈ సి కోశాధికారి వల్లూరి ప్రభాకర్ తో పాటు పాస్టర్లు సంఘ పెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి,నవంబర్ 14,ప్రభాత వార్త ..*

ధరణి మాడ్యూల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి, భూ సంబంధిత,కోర్టు కేసులు,ఓటర్ సవరణ 6,7,8,ప్రజాపాలన పై దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్ లకు మార్గ నిర్దేశం చేశారు.భూ సంబంధిత కేసులు, కోర్టు కేసులు,ధరణి,యాదగిరిగు ట్ట టెంపుల్ డెవలప్మెంట్, ఓటరు నమోదుసవరణ , వంటి అంశాల పై సమీక్షించారు.రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించా లన్నారు.ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారని,ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలు సూచనలు, సలహా లు ఇస్తూ త్వరితగతిన పూర్తి పూర్తిచేయాలన్నారు కులధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ, మీ సేవలో ఉన్న దరఖాస్తు లను పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఫామ్ 6,7,8 లో ఉన్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. చేరుప్పలు, మార్పులు, వంటి వాటి విషయంలో జాగ్రత్తగా చూడాలన్నారు.ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)వీరారెడ్డి, భువనగిరి ఆర్డి ఓ కృష్ణారెడ్డి చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మండలం తహసీల్దార్ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# దోషులను కఠినంగా శిక్షించాల్సిందే

## అదనపు కలెక్టర్ గంగాధర్

*భువనగిరి నవంబర్ 14 ప్రభాత వార్త.*

వికారాబాద్ జిల్లా కలెక్టర్, పలువురు ఉద్యోగులపై జరిగిన దాడిని ఖండిస్తూ భోజన విరమ సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జెఏసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో పెద్ద



ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేస్తున్నారని ,అటువంటి వారిపై దాడి జరగడం సరి కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులు విధుల పట్ల సేవలు అందించేటప్పుడు రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తేవాలన్నారు. చట్టం ప్రకారం వారిని కఠినంగా శిక్షించాలన్నారు.అనంతరం జేఏసీ సంఘ నాయకులు, ఉద్యోగస్తులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, కోజేఏసీ చైర్మన్ భగత్, ప్రెసిడెంట్ జగన్ మోహన్ ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు, తదితర శాఖల ఉద్యోగస్తులు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# బాలల సంరక్షణ అందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 14*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించి అక్కడున్న పిల్లలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా బాల సదనం లోని శిశు గృహ ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలు, వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను బాలసదనం మేనేజర్ దుర్గా భవాని ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. నవజాత శిశువు మొదలుకొని చిన్నపిల్లలకు ఎలాంటి జబ్బులు సోకకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి లేని పిల్లలకు పాలు పట్టించేందుకుగాను ప్రత్యేక చర్యలు చేపట్టాలని, డాక్టర్లు ఇచ్చిన సలహా ప్రకారం చిన్నపిల్లలకు పాలు పట్టాలని, నిర్దేశిత వేడిమిలో పాలను ఉంచాలని, ఇందుకు డీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తానని, దాని ద్వారా పిల్లలకు ఇచ్చే పాలు జాగ్రత్తగా ఉష్ణోగ్రతలు నిర్వహించి తాగించాలని, పిల్లలకు నిరంతరం డాక్టర్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించాలని, విటమిన్లు, అలాగే టీకాలను సకాలంలో ఇప్పించాలని ఆదేశించారు .ఈ సందర్భంగా శిశువిహార్ లో చేరిన పిల్లల పర్సనల్ రిజిస్టర్ లను ఆమె తనఖి చేశారు. అనంతరం బాలసదనం లో ఉన్న పడావ్ పాఠశాల విద్యార్థుల బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చాక్లెట్లు, కేక్, బహుమతులను పంచిపెట్టారు. అక్కడి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి అలవాట్లు ,ప్రతిరోజు పాటించే టైం టేబుల్, మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.



పిల్లలు చిన్నప్పటినుండే బాగా చదువుకోవాలని, టీవీ చూడవద్దని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని బోధించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . సి డబ్ల్యూ సి అధ్యక్షులు చింతా కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. గణేష్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రలు సందర్శించిన కేంద్ర బృందం:

*బీబీనగర్ నవంబర్ 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 6 ను గురువారం కేంద్రంలో సందర్శించారు. రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాల పనితీరు పోషకాహారం ఎలా ఉందో తనిఖీ చేశారు. పోషన్ ట్రకేన్ యాప్ లో గర్భిణి బాలింతల పిల్లల చేశారు. పిల్లల బరువులు ఎత్తులు యాప్ లో చెక్ చేసి బరువు ఎత్తు



పరిశీలించారు. యాప్ ను టీచర్స్ ఏ విధంగా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నర్సింగ్ రావు, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్లు కే కరుణ, ఎం నాగమణి అంగన్వాడీ టీచర్లు రజిత, విజయలక్ష్మి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# సరైన తేమ శాతంతో దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయనట్లయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నవంబర్ 14 గురువారం ఆమె నల్లగొండ జిల్లా,నకిరేకల్ మండలం, చందుపట్ల,తాటికల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని తనిఖీ చేశారు. అక్కడ తేమశాతాన్ని ,కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ సరైన తేమ శాతంతో ధాన్యం వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఆలస్యం చేసినట్లయితే ధాన్యం తేమశాతం పెరిగి, వర్షం వస్తే తడిసిపోయే అవకాశం ఉందని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆక్కడ తేమశాతాన్ని, ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు, సన్న రకాలు వేరువేరుగా తీసుకోవాలని ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని కలపవద్దని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, ఎమ్మార్వో జమ్ములుద్దీన్ ఆడిటర్ జమీల్ చందుపట్ల సెంటర్ ఇన్చార్జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# చెక్‌డ్యాంల నిర్మాణంతో రైతులకు మేలు

*అడ్డగూడూరు, నవంబర్ 15 ప్రభాత వార్త:*

మూసీ నదిలో చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి, మూసి పరివాహక ప్రాంత రైతులకు మేలు జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు. గురువారం మండలంలోని మానాయికుంట వంతెన సమీపాన చెక్ డాం నిర్మాణ ప్రతిపాదన కొరకు నీటిపారుదల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి వాగులో ఐదు చెక్ డ్యాంల నిర్మాణం కొరకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. సీఎం నీటిపారుదల, సంక్షేమం పైన దృష్టి సారించారని తెలిపారు. చెక్ డ్యాం నిర్మిస్తే వేలాది ఎకరాల్లో మూడు పంట పండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అధికారులు ఎస్ఈ శివధర్మ తేజ, ఈఈ సత్యనారాయణ, డీఈ సత్యనారాయణ, ఏఈ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, లింగాల నర్సి రెడ్డి, బాలెంల విద్యాసాగర్, బైరెడ్డి సందీప్ రెడ్డి, మారిశెట్టి మల్లేష్, దేశబోయిన వీరయ్య, మేడబోయిన శ్రీను, కడారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## న్యుమోనియా వ్యాధిపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన

.నూతనకల్.. నవంబర్ 14 (ప్రభాతవార్త)

..మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య సిబ్బందికి న్యుమోనియా వ్యాధిపై మండల ఆరోగ్య అధికారి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ న్యుమోనియా వ్యాధికి సంబంధించిన పిసివి వాక్సిన్ ను ఆరు వారాలకు మొదటి డోసు, 14 వారాలకు రెండవ డోసు, 9 వ నెలకు బూస్టర్ డోస్ వ్యాక్సిన్ ను వేయించినట్లయితే పిల్లలందరూ వ్యాధి రాకుండా కాపాడబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

మోతె. నవంబర్ 14, ప్రభాతవార్త.



.మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామం లో శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను,తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. విద్యాశాఖ మంత్రిగా నక్షత్ర, చీఫ్ సెక్రటరీ గా సంతోష్ నాయక్, కలెక్టర్ గా శృతి, డీఈవోగా అయేషా, ఎస్పీగా నవీన్ లు తమవంతుగా ఒక రోజు విధులను నిర్వహించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ జానీ మియా, ప్రిన్సిపల్ సఫియా, పాఠశాల డీన్ అజారుద్దీన్ మహమ్మద్, బహుమతులు అందజేశారు.,ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సయ్యద్ మియా, అబ్దుల్ ఆజాద్, ఇన్చార్జిలు పాండు పాషా మల్లేష్ వేముల నరేష్,నవేలె నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బలోపేతం చేయాలి

తుంగతుర్తి.నవంబర్ 14. ప్రభాతవార్త

రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బలోపేతం చేయడానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సభ్యులు సహాయంతో లాభాల్లోకి తీసుకువెళ్లాలని డి ఆర్ డి ఎ పి డి అప్పారావు అన్నారు.గురువారం మండల కేంద్రంలో డి ఆర్ డి ఓ మండలి సమాఖ్య అభివృద్ధి సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రైతుల తరపున మార్కెటింగ్ చేసి. కమిషన్సంపాదించాలని అన్నారు రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు పిచికారి మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు వ్యాపారాన్ని పెంచి దాని ద్వారా లాభాలు గడించాలని సూచించారు మెంబర్షిప్ పెంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి కుమార్ ఏపీఎం రాంబాబు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మెంబర్లు లు సీఈవో సీసీలు సి ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు



## హిందూ చైతన్య రథయాత్ర కు స్వాగతం పలికిన ప్రజలు

మోతె..నవంబరు14, ప్రభాతవార్త..

హిందూ చైతన్య రథయాత్ర గురువారం మండల పరిధిలోని విబలాపురం , కరక్కాయల గూడెం, ఉర్లుగొండ, గ్రామల గుండా రథయాత్ర కొనసాగగా భక్తులు, అయ్యప్ప స్వాములు, ఘనంగా స్వాగతం పలికారు. భజనలు, కీర్తనలు, చేస్తూ గ్రామాలలో ఊరేగించారు



## జెండావిష్కరిస్తున్న డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి ఘనంగా సహకారవారోత్సవాలు

నేరేడుచర్ల నవంబర్ 14 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల సహకార సంఘం కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిసహకార సంఘ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు తాళ్ల చిన్న రామకృష్ణారెడ్డి తాళ్ళ సురేష్ రెడ్డి దేవులపల్లి శంకరా చారి కట్ట సత్యనారాయణ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి పోరెడ్డి పద్మ రాంరెడ్డి వేముల జయమ్మ ఫ్రాన్సిస్ సీఈవో శ్రీనివాస్ రామచంద్రారెడ్డి రైతులు తాటికొండ సత్యనారాయణ రెడ్డి ప్రతాప్ రెడ్డి రామ్ రెడ్డి సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



## సమగ్ర సర్వేను, కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు.

.నూతనకల్.. నవంబర్ 14 ప్రభాత వార్త..

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపీడీవో సునీత లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు పగడ్బందీగా నిర్వహించాలని, సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని తాలు లేకుండా, తేమశాతం వచ్చేలా ఆరబెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, సర్వే ఎన్యుమరేటర్ అనిత, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలి

### పి మల్లయ్య పాఠశాల ప్రిన్సిపాల్

. తుంగతుర్తి నవంబర్ 14 ప్రభాతవార్త



విద్యార్థులు మంచి అలవాట్లు పెంపొందించుకొని వ్యసనాలకు దూరంగా ఉంటే బాల్య జీవితం అద్భుతంగా ఉంటుందని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బాల్యం దేవుడిచ్చిన వరమని,బాల్యంలోనే విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.అనంతరం నెహ్రూ గొప్పతనం గురించి,ఆయన భారతదేశానికి చేసిన సేవలు గురించి,ఏ విధంగా భారతదేశంలోని విద్య,వైద్య,సాంకేతిక సాగు ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేశారు అనే విషయాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతోపాటు భారతదేశాన్ని పునర్నిర్మించడంలో ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో నెహ్రూ పోషించిన పాత్రను భారతదేశం ఎల్లప్పుడు గుర్తించుకుంటుందని బాలల హక్కులు వారి సంక్షేమం వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని అన్నారు విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో పాటలతో నృత్యాలతో అలరించారు ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెంకటగోపాల్ నజీరుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత్ సహకార వారోత్సవాలు

.నూతనకల్. నవంబర్ 14 ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని పిఎసిఎస్ సహకార సంఘం కార్యాలయం నందు భారత్ సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి సహకార సంస్థ పనిచేస్తుందని అన్నారు.సహకార సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు ఏలేటి నారాయణరెడ్డి,వసుల వెంకన్న యాదవ్,బద్దం సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సీఈవో వెంకన్న సిబ్బంది రజిత,రవి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యంకొనుగోలురైతులఇబ్బందులు తొలగించాలి

నేరేడుచర్ల నవంబర్14 (ప్రభాతవార్త)

. రైతుల శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు కోరారు ఆయన గురువారం నేరేడుచర్లలో ఈనెల 29 30 డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేట లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ వానాకాలం పంట చేతికొచ్చి ధాన్యాన్ని రైతులు అమ్ముకునే సమయంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అకాల వర్షాలతో, అధిక పెట్టుబడులతో పంట సరైన దిగుబడి రాక రైతాంగం నానా అవస్థలు పడుతుంటే, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ ఇచ్చి సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ ,నీలా రామ్మూర్తి ,ఎస్ కె హఫీజ్, సట్టు శ్రీను, గుర్రం ఏసు, బొల్లిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా చాచా నెహ్రూ జయంతి

నేరేడుచర్ల నవంబర్ 14 (ప్రభాతవార్త)

జాతీయ బాలల దినోత్సవం దివంగత మాజీ ప్రధానమంత్రి చాచా నెహ్రూ జయంతిని నేరేడుచర్ల పట్టణము మండలము లో ఘనంగా నిర్వహించారు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బోడల్ దిన్న అంగన్ వాడీ పాఠశాలలో తోపాటు మండలంలోని పలు విద్యాలయాల్లో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు పలువురు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి, ఆయా కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఎంపీ ఓ హరి సింగ్, బోడలదిన్న మాజీ సర్పంచ్ వంగాల మాధవరెడ్డి, వంగాల సతీష్ రెడ్డి కార్యదర్శి పద్మ నాగేశ్వరరావు అంగన్ వాడి టీచర్లు సంధ్య, గౌరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి కెవి రావు అన్నపూర్ణ నరసింహారావు భానుమతి జానయ్య కె.వి.రెడ్డి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## జెండాను ఎగరవేసిన సింగిల్ విండో చైర్మన్ పాలేపు

*తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తొండ బ్రీ తిరుమలగిరి కార్యాలయంలో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ సహకార జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఈ వారోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు, సొసైటీ బలోపేతం కోసం రైతులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బానోత్ కిష్టు నాయక్, లోడే అవిలయ్య సొసైటీ సీఈవో భీంరెడ్డి విజయ్ కృష్ణారెడ్డి సిబ్బంది. సర్వన్, మల్లేష్, వెంకటయ్య, ఉపేంద్ర, యాకస్వామి, రైతులు పాల్గొన్నారు

## బాల్యంలోనే విద్యార్థులు బంగారు బాటలు వేసుకోవాలి

*పెద్దవూర, నవంబర్ 14 ప్రభాతవార్త:*




బాల్యంలోనే విద్యార్థులు బంగారు బాటలు వేసుకోవాలని మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమానికి మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రూ.2కోట్లతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. రేపటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలన్నారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని దాంతో ఆయన పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటామన్నారు. పిల్లలే దేశ భవిష్యత్ అని నమ్మారని తెలిపారు. పిల్లలు పూర్తిగా వికసించడానికి సంరక్షన, పోషణ అవసరమయ్యే మొగ్గల వంటి వారని తరచుగా చెబుతుండే వారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి తరి రాము మాట్లాడుతూ పెద్ద మనస్సుతో మా పాఠశాలను ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇంత ఘనంగా విజయవంతం చేయడానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజని, ఎస్ఐ వీరబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు వడ్లను తూరపాల పట్టి కేంద్రానికి తీసుకరావాలి: తహసీల్దార్ అమీన్ సింగ్

*మద్దిరాల, నవంబర్ 14 ప్రభాతవార్త:*

ప్రతి ఒక రైతు వడ్లను తూర్పాలు పట్టిన తరువాతనే ధాన్యం కాంటాలు వేయబడుతాయని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఐకేపీ ధాన్యం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కల్లాల వద్దనే వడ్లను ఆరబెట్టుకొని తూరా ్వరా పట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని రైతులకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేసి బిల్లులు సబ్మిట్ చేయాలని కొనుగోలు కమిటీకి తెలిపారు. వారి వెంట ఏపీఎం మైసయ్య, సీసీ రమేష్, వివో అధ్యక్షురాలు, యాటకారి ఉప్పమ్మ, కలమ్మ, వీవోఏ రాములు తదితరులు పాల్గొన్నారు.



## సహకార స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

*గరిడేపల్లి; నవంబర్ 14, ప్రభాతవార్త :*



సహకార స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే అసాధ్యమనేదే ఉండదని, దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అన్నారు. 71 వ అ ఖిలభారత సహకార వారోత్సవాలు సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు ఆయన జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో సహకార సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. సహకార సంఘాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కోరారు. వ్యవసాయపరంగా రైతులను సంఘాల పరిధిలో సభ్యులుగా చేర్చుకొని వారి సహకారంతో సంఘం పనిచేస్తుందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాల తో వ్యవసాయ అభివృద్ధిని సాధించాలని కోరారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సంఘాలకు రైతులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలను చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ, దాసరి నర్సమ్మ, బాల్తూరి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సైదయ్య, ముత్తినేని సోమయ్య, చెన్నగాని మహేష్, ముత్తినేని కోటేశ్వరరావు, వెంకయ్య, పిఏసిఎస్ సీఈవో కనకయ్య, అం జయ్య, శ్రీనివా స్, సైదులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి వేడుకలకు ముస్తాబైన మట్టపల్లి దేవాలయం.

*మఠంపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త.*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కార్తీక పౌర్ణమి వేడుకలకు ముస్తాబైంది ఆలయానికి రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ పాలకవర్గం వారు పవిత్ర కృష్ణా నది తీరాన కొలువైయున్న మట్టపల్లి దేవాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు దేవాలయంలో ఉన్న శివాలయాన్ని అందంగా అలంకరించారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు మంచినీటి సౌకర్యం చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు గురువారం సాయంత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు మట్టపల్లికి చేరుకున్నారు తెల్లవారుజామున పవిత్ర కృష్ణ నదిలో పుణ్యస్నానాల ఆచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఏర్పాటు చేశారు రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు పాలకవర్గం వారు

## పొగడ్తల్లో ముంచెత్తిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త*



రాజపేట గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మార్గదర్శకుడు నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కొనియాడారు. గురువారం రాజాపేట గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో పదవ జోనల్ స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థి నాయకునిగా చక్కటి పాత్ర పోషించారని, తాను సుధాకర్ ఎమ్మెస్సీ మ్యాథ్స్ చదువుతున్న సమయంలో స్నేహితులుగా ఉన్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ కోరిక మేరకు బాలల దినోత్సవం రోజు జోనల్ స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా గొప్ప కార్యక్రమం కావడంతో హాజరైనట్లు చెప్పారు. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. వృత్తి పట్ల అంకిత భావమున్న సుధాకర్ రాజపేటలో ప్రిన్సిపాల్ గా కొనసాగడం విద్యార్థులకు ఒక వరమన్నారు. క్రీడోత్సవాలు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపాల్ సుధాకర్ తో పాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ చేనేత శాలువాతో సత్కరించారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధరతో ధాన్యం కొనాలి

### - ఐక్య రైతు సంఘాల డిమాండ్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో రైతుల ధాన్యం మిల్లర్లు కొనేలా చర్యలు తీసుకోవాలని ఐక్య రైతు సంఘాల నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, పల్లె వెంకటరెడ్డి, యల్లావుల రాములు లు అన్నారు. మద్ధతు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయంలో సూపరిండెంట్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడుతూ రేయనక, పగలనక అనేక కష్టాలకోర్చి రైతులు పండిం చిన ధాన్యాన్ని మార్కెట్‌కు తెస్తే మద్దతు ధర లేకుండా రైతుల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడం ప్రశ్నిస్తే రకరకాల కొర్రీలు పెడుతూ తాము కొనలేమ ని ఇబ్బందులపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర రూ. 2700లకు కొనుగోలు చేయాలని మిల్లర్లకు, ట్రేడర్స్‌కు చెప్పినా ఆచరణలో అమలు కావడం లేదన్నారు. పౌరసరఫరాలు, వ్యవసాయశాఖ అధికారులు ఈ విషయ ంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించి మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వంఐకెపి కేంద్రాలను పెంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు కంభాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, పొనుగుపాటి వాసుదేవ రావు, శీలం శ్రీనివాస్, వట్టెపు సైదులు, జక్కుల రమేష్, రమణ, మామిడి నర్సయ్య, రేపాకుల మురళి, ఎలక సోమయ్య, పాశం వీరబాబు, తుమ్మకొమ్మ యో హాన్, వెంకటనారాయణ, పంగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసాయినాధుని కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్సములు పల్లకీ సేవలు, హారతులు, అభిషేకములు, అన్న ప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివ విష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### సన్నొడ్లకు మద్దతు ధరతోపాటో బొనస్ డబ్బులు

*నెల్లికుదురు/ఇనుగుర్తి,నవంబర్ 14, ప్రభాతవార్త*

రైతును రాజుగా చేయలన్నదే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, భాతర దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రైతులు పండించిన వరిసన్నధాన్యంనకు ప్రభుత్వ మద్దతు ధరతోపాటు రూ.500బోనస్ కలిపి ఒకేసారి వారి రైతుల ఖాతాల్లో 48గంటలో జమచేయడం జరుగుతుందని స్దానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ రైతులకు సూచించారు.

## కేజేబీవీ పాఠశాలలో సెల్ఫ్ డిపెన్స్ కార్యక్రమం

*పెద్దవూర, నవంబర్ 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో సెల్ఫ్ డిపెన్స్ ప్రొగ్రాం నిర్వహించారు. గురువారం కేజీబీవీ చైల్డ్ డవలప్‌మెంట్ క్లబ్స్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలు తనకు తాను ఏ విధంగా రక్షణ కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సరిత, సీహెచ్.అరుణ, నాగలక్ష్మి, మంజుల, వరలక్ష్మి, సువర్ణ, సరిత, అనూష, లావణ్య, శోభరాని, మంగమ్మ, రమాదేవి తదితరులు ఉన్నారు.